వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 15, మే, 2023 | 16 పేజీలు

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం



16లో.. మంత్రి సత్యవతి రాథోడ్



అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

పక్కా భవనం ఉంటేనే పథకానికి ఎంపిక

## సౌకర్యాల మెరుగుకు..

# సాక్ష్యం పథకం

కేంద్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికై అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు సాక్ష్యం పథకం ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టింది. కేంద్రాలను అధునీకరించడంతో పాటు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఈ పథక ప్రధాన లక్ష్యం. చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, సరిపడా స్థలం లేక ప్రభుత్వ పాఠశాలల భవనాల్లో ఆవరణల్లో నిర్వహిస్తున్నారు. కేంద్రాలకు సరఫరా చేసే మెటీరియల్‌కు భద్రత లేకుండా పోయింది. పౌష్టికాహా రానికి సంబంధించిన సామాగ్రిని భద్రపర్చ డానికి కేంద్రాల నిర్వాహ కులకు ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే కేంద్రాలను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దశల వారీగా సాక్ష్యం పథకం అమలు చేయనున్నారు.

జనగామ, ప్రభాతవార్త ప్రతినిధి

2 లో..





2 లో..

## హైవే నిర్మాణం

# హాయిగా ప్రయాణం

తాడ్వాయి, ప్రభాతవార్త : హైవే రోడ్డు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్రష ప్రభుత్వాలు మెరుగులు దిద్దుతున్నారు. మారుమూల ప్రాంతంలోని హైవే రోడ్డును మరమ్మత్తు పనులే కాకుండా ఫోర్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ములుగు జిల్లాలోని పసరా నుండి తాడ్వాయి, ఏటూరునాగారం, తుపాకులగూడెం, తూసూరువంతెన, వాజేడు క్రాస్ నుండి పొరుగు రాష్ట్రషమైన ఛత్తీస్‌ఘడ్ సమీపంలోని భూపాలపట్నానికి హైవే రోడ్డు నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.

పసరా నుండి భూపాలపట్నానికి హైవేరోడ్డు నిర్మాణం

రూ.60కోట్లతో హైవేకు వెలుగులు

చిన్నవాహనంలో కూడా ప్రయాణం సక్కగా సాగును

పొరుగు రాష్ట్రాల ప్రజలు, భక్తులు, టూరిస్టులకు వెసులుబాటు

అధికారుల చొరవ కాంట్రాక్టర్ పట్టుదలే కారణం ..

## భూగర్భ జలాల పెరుగుదలకు
# అధికారులు కృషిచేయాలి



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భూగర్భ జలాల పెంపుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని, అలాగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు.



2 లో..

## ఫోటో గ్రాఫర్లుగా
# పోలీసులు

- తెల్లవారక ముందే ఫోటోలతో దాడి చేస్తున్న వైనం
- విధులకంటే ఫోటోల పైనే అధిక సమయం కేటాయింపు
- గల్లీ అయినా, మెయిన్‌రోడ్డు అయినా ఫోటోలు కొట్టడమే

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త: వరంగల్ కమీషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహన దారుల పోలీసులు తీసే ఫోటోలతో బెంబేలెత్తిపోతున్నారు, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపాలంటే ఎప్పుడు ఎక్కడ ఎలా ఫోటో తీస్తారో భయంతో వణుకుతున్నారు. నగరంలోని కూరగాయల మార్కెట్‌కు

# ఫోటో గ్రాఫర్లుగా పోలీసులు

(మొదటి పేజీ తరువాయి..)

తెల్లవారు జామున కూడా వెళ్లాలంటే ఫోటోలు తీయడం పై ఇబ్బందులు పడుతున్నారు. సిటీలో కుటుంబంతో షాపింగ్‌కు వెల్లాలనుకున్నా. కాలక్షేపానికి పిల్లా పాపలతో పార్కుకో సినిమాకో వెల్లాలనుకున్నా కూడా హెల్మెట్ లేకుంటే ఫెనాల్టీలు కడుతున్నారు. పాలకోసమైనా, పక్కింటి వాడకైనా వెళ్లాలంటే పిల్లాడిలా చంకన హెల్మెట్ ఉండాలని సోషల్ మీడియాలో సిటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. నగరంలోని దుకాణాల ముందు వాహనాలు తీసేముందు, పార్క్ చేసే ముందు హెల్మెట్ పెట్టుకోడానికి ఆలస్యం అయినా జరిమానా కడుతున్నారు. ప్రస్థుత కాలంలో ఒక వ్యక్తి బజారుకు రావాలంటే మాస్కు, హల్మెట్, ఫోన్ ఇబ్బందులు పడాల్సిందేనని కొందరి అనుభవజ్ఞుల అభిప్రాయ పడుతున్నారు.

**హెల్మెట్‌తో లాభమే:**

వాహనాలు నడిపే క్రమంలో కార్లకు సీట్ బెల్ట్, బైక్ పై వెళ్తే హెల్మెట్ ధరిస్తే వాహనాదారులకు అన్ని రకాలుగా రక్షణ కవచంగా ఉటుందని పోలీసు శాఖ అవసరమైన ప్రతి అవకాశాన్ని సద్వినియోగించు కుంటున్నారు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు హద్దులు దాటిన వారిపై అపరాధ రుసుం విధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు నియమ నిబంధనలతో నడుచుకుంటే, లా అండ్ ఆర్డర్ తో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పట్టె అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్తున్నారు. ఈ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపి ప్రమాదంలో చనిపోయినవారే అత్యధిక శాతమని అధికారిక లెక్కలు చెబుతున్నాయని అంటున్నారు. సీట్, బెల్ట్, హెల్మెట్ స్వీయ రక్షణ కోసమని, సమిష్టి కృషితో ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్యను పూర్తి స్దాయిలో తగ్గే అవకాశం ఉటుందని సూచిస్తున్నారు.

**వంద ఫోటోలు కొట్టాల్సిందే..**

గ్రేటర్ వరంగల్ మహానగరం దినదినాభివృద్ధి చేందడంతో ట్రాఫిక్ సమస్య అదేస్థాయిలో తాండవం చేస్తుంది. ట్రాఫిక్ నియమాల్లో భాగంగా ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు సరైన పత్రాలు లేని కార్లకు ద్విచక్ర వానాలకు ఫైన్లు వేసే ప్రక్రియ నగరంలో ఘాటుగానే కొనసాగుతంది. ఈ క్రమంలో హెల్మెట్ లేదా ఇతరత్రా పత్రాలు లేని వాహనాలను ఫోటోలు తీసే పక్రియ కానిస్టేబుల్లకు. హోంగార్డులకు అప్పజెప్పారు. డ్యూటీ ఎక్కిందే తడువు ఫోటోలు తీయడం మోదలు పెడుతున్నారు. టార్గెట్ పూర్తికోసం గంటల తరబడి ఫోటోలు తీసినా ఒక్కోసారి టార్గెట్ పూర్తికాకుండా మొబైల్ హీట్ కావడంతో ఆగిపోవడం లేదా చెడిపోవడం జరుగుంతుందని కొందరు పోలీసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రన్నింగ్‌లో వందల కొద్దీ ఫోటోలు తీసినా సగం కూడా పూర్తిస్థాయిలో పనికి రావడం లేదని కొన్ని సంధార్భాల్లో గోడవలు ఎదురుకోవాల్సి వస్తుందని మాటలు పడాల్సి వస్తుందని వాపోతున్నారు.

**అమలులో పక్షపాతం:**

ట్రాఫిక్ నిభందనలు అమలు చేయడంలో అధికారులు పక్షపాతం వహిస్తున్నారని కొందరు సామాన్యులు వాపోతున్నారు. అధికార పార్టీ సమావేశాలకు మాస్క్ హెల్మెట్ ఉండదు పైగా ట్రిఫల్ డ్రైవింగ్ చేసినా పోలీసులు చూసీ చూడనట్టు చేస్తారని ఆరోపిస్తున్నారు. పార్టీలు సంగతి పక్కన పెడితె మీటింగులకు వెల్తున్న పాత్రికేయుల వాహనాలకు ఫైన్లు వేయడం అర్దరహితంగా మారుతుందని కొందరు జర్నలిష్టులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్క్ చేసిన వాహనాలకు చలాన్లు రావడం కొందరు పోలీసులు వ్యక్తిగతంగా ఫోటోలు తీసి చలాన్లు వేయడం మరికొందరు టార్గెట్ పూర్తిచేయడానికి ఫోటోలు తీసి చలాన్లు వేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. మరి కొందరు టివిఎస్ ఎక్సెల్ లాంటి చిన్నపాటి ద్విచక్ర వాహనాలతో వ్యాపారం చేసుకునే వారు హెల్మెట్ దరిస్తే ఎలా వ్యాపారం చేయాలో అర్థం కావడం లేదని నిత్యం చలాన్లు కట్టాల్సి వస్తుందని అంటున్నారు. హెల్మెమట్ సుధూర ప్రయాలనాలకు అయితే హెల్మెట్ వాడడం బాగుంటుంది కానీ నగరంలో గుంతల రోడ్లు ఇరుకు ప్రదేశాలు నిత్యం ట్రాఫిక్‌ల మధ్య హెల్మెట్ వాడాలంటే ఇబ్బందుల పడాల్సి వస్తుందని వాహనాలకు పత్రాలు లేకుంటే ఫైన్ వేస్తే పద్దతిగా ఉంటుందని హెల్మెట్‌తో తలనొప్పులు, మెడ నొప్పులు వస్తున్నాయని మరి కొందరు వాదిస్తున్నారు. మొత్తానికి హెల్మెట్ నిజమైన తలనొప్పిగా మారుతుందని కొందరు నగర వాసులు తమ అభిపాయం వ్యక్తం చేస్తున్నారు.





# హైవే నిర్మాణం హాయిగా ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి..)

రోడ్డు నిర్మాణానికి గాను రూ.60 కోట్లను మంజూరు చేశారు. వైవే శాఖ ద్వారా టెండర్‌లు నిర్వహించి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. టెండర్‌లు దక్కించుకున్న కాంట్రాక్టర్, హైవే శాఖ అధికారులు పట్టుదలతో రోడ్డు నిర్మాణ పనులు 15 రోజులుగా చేస్తున్నారు. పసరా నుండి తాడ్వాయి మధ్యలో రోడ్డు ఇరుకుగా ఉండి ప్రతి రోజు ప్రమాదాలు జరిగేవి. ఇసుక లారీలతో ఇబ్బందులు ఏర్పడేది. అదేవిధంగా తాడ్వాయి నుండి పసరా మధ్యలో జలగలంఛ, మొండ్యాలతోగు, వట్టివాగు, వర్షాకాలంలో ఉధృతంగా వాగులు పొంగి ప్రవహించి రవాణాకు ఆటంకం ఏర్పడేది. హైవే రోడ్డు నిర్మాణంతో ఇలాంటి ఇబ్బందులు తొలగిపోయాయి. రోడ్డు వెడల్పు చేయడంతో వాహనదారులకు కూడా వెసులుబాటు కలిగింది. అంతేకాకుండా హైద్రాబాద్, బెంగుళూరు, పొరుగు దేశాల నుండి వచ్చే టూరిజం ప్రయాణికులకు రోడ్డు సౌకర్యం మెరుగుపడింది. హైద్రాబాద్ నుండి చిన్న చిన్న కార్లలో పర్యాటక ప్రాంతాలైన లక్నవరం, రామప్ప, మేడారం, బొగత జతపాతం, మల్లూరుగుట్ట ఈ ప్రాంతాలను చూసేందుకు చిన్న చిన్న కార్లలో బుధ, శుక్ర, ఆదివారాలలో పర్యటకులు లక్షలాది మంది వస్తున్నారు.

హైవే రోడ్డు మెరుగుపడడంతో సులువుగా ప్రయాణం సాగుతుంది. గతంలో ఇబ్బందులు తొలగిపోయాయి. సంబంధిత శాఖ అధికారులు ప్రతి రోజు పనులకు పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్‌కు నివేదికలు సమర్పిస్తున్నారు. రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సైతం రోడ్డు పనుల వద్ద ఉండి పనులను నాణ్యతగా చేస్తూ ఎక్కడ లోటుపాట్లు జరగకుండా చేయిస్తున్నారు. రోడ్డు మెరుగుగా చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి 100 సంవత్సరాల కల నెరవేరబోతుందని ప్రయాణికులు ఆనందపడుతున్నారు.

# ఘనంగా బొమ్మా జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

మండల కేంద్రంలోని ముల్కనూర్‌లో బిజెపి సీనియర్ నాయకులు మాజీ హౌజింగ్ సొసైటీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ జన్మదిన వేడుకలు ఆత్మీయులు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిని వేడుకలకు హన్మకొండ జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమారస్వామి ముఖ్య అతిదిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నోముల బిక్షపతి, మీసా మహేశ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అంభీర్ కవిత, బొల్లంపల్లి శ్యామ్, సాయి ప్రధీప్ రెడ్డి, బుర్ర రాజయ్య, మాట్ల మొగిళి, వేముల కుమారస్వామి, పోలు సత్యనారాయణ, వీరన్న నాయక్, తస్తర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్య కుటుంబాన్ని పరమార్శించిన ఇనుముల శ్రీనివాస్

**మామునూర్ ప్రభాతవార్త మే 14:**

ఆజాంజాహి మిల్లు కార్మికుడు ఈగ శంకరయ్య అనారోగ్యం కారణాల వలన ఇటీవల మరణించడంతో దు:ఖ సముద్రంలో ఉన్న వారి కుటుంబాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు, ఆల్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు సిఐటియు నాయులతో కలిసి ఆదివారం పరమార్శించి ప్రగాడ సంతాపం తెలియజేశారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 2002 విశ్రాంత కార్మికుడు శంకరయ్య 18 సంవత్సరాలు ఇంటి స్థలాల కోసం పోరాడి కీర్తి శేషుల కావడం భాదాకరం అన్నారు. మిల్లు స్థలంలో ఇండ్లను పొందడం అనేది ఆయన ఇక్కరి కోరిక కాదని మిల్లులో పనిచేసిన ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని శంకరయ్య మరణం వృదాగా పోరాదని ఇండ్ల స్థలాలు సాధించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ముకళి, నాగపూర్ వెంకటేశ్వర్లు, గద్దల సంజీవ, గద్దల శ్యాం, కొమ్ము సంధీప్, కృష్ణ రాజు తదతరులు ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలోని పసర, చల్వాయి, బొల్లేపల్లి గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆయలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం ఐదు గంటల నుండి అభిషేకాలు, హోమం, పూజా కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్విరామంగా నిర్వహించారు.

పూజా కార్యక్రమలను ఆలయ పూజారి డింగిరి రంగాచార్యులు వేద మంత్రోపచ్చారణల మధ్య భక్తి పరవశంతో నిర్వహించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సూర్నేని విజయ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగ హనుమాన్ స్వాములు భక్తి భజనలతో పాటలు పాడారు.

# సౌకర్యాల మెరుగుకు సాక్ష్యం పథకం

(మొదటి పేజీ తరువాయి..)

దేశంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, గర్భి ణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవే శపెట్టింది. చిన్నారుల సం రక్షణకు గర్భిణీలకు పోషకాహారం అందించేందుకు అంగన్ వాడీ కేంద్రాలు క్షేత్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నాయి.1975 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీం(ఐసిడిఎస్) ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ జరుగుతుంది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటు న్నాయి. అంగన్‌వాడీల బలోపేతానికి కృషి చేస్తున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రాజెక్టు పరిధిలో అమలు చేస్తున్న పథకాలపై అవగాహన సైతం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికై అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు సాక్ష్యం పథకం ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టింది. కేంద్రాలను అధునికీకరించడంతో పాటు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఈ పథక ప్రధాన లక్ష్యం. చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, సరిపడా స్థలం లేక ప్రభుత్వ పాఠశాలల భవనాల్లో ఆవరణల్లో నిర్వహిస్తున్నారు. కేంద్రాలకు సరఫరా చేసే మెటీరియల్‌కు భద్రత లేకుండా పోయింది. పౌష్టికాహారానికి సంబంధించిన సామాగ్రిని భద్రపర్చడానికి కేంద్రాల నిర్వాహకులకు ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే కేంద్రాలను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దశల వారీగా సాక్ష్యం పథకం అమలు చేయనునా న్నరు. దీంతో ఐసిడిఎస్ అధికారులు కేంద్రాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపేందుకు



ప్రణాళికలను సిద్దం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో కేంద్రాల ఎంపిక పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అంగన్‌వాడీ కేంద్రానికి స్వంత భవనంతో పాటు ఖాళీ స్థలం కూడా ఉండాలి. లేని పక్షంలో సదరు అంగన్‌వాడీ కేంద్రం ఈ పథకానికి ఎంపికయ్యే అవకాశం ఉండదు. ఈ పథకం కింద ఎంపికైన అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జారీ చేసిన నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రహారీ గోడ నిర్మాణానికి స్థలం తప్పనిసరిగా ఉండాలి. ఇదిలా ఉండగా పథకం కింద ఎంపికైన కేంద్రాల్లో చిన్నారులు ఆహ్లోదకర వాతావరణంలో విద్యనభ్యసించేలా సౌకర్యాలు కల్పిస్తారని సంబంధిత అధికారులు అంటున్నారు. డిజిటల్ తర గతులు కూడా నిర్వహించనున్నారు. విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలి. ఆధునిక వంటశాలలు నిరి ్మంచాలి. సౌర విద్యుత్, తాగు నీటి సౌకర్యం, కల్పించాలి. గోడలపై బొమ్మలను పెయింటింగ్ చేసి చిన్నారులకు అవగాహన కల్పించాలి. లెర్నింగ్ కార్నర్ పేరుతో మూడు రంగుల బోర్డులను ఏర్పాటు చేసి చిన్నారులకు అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలి. ఎంపికైన కేంద్రాల్లో పైన పేర్కొన్న సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో వచ్చే సౌకర్యాలు, ఆధునికీకరణకు నోచుకునే అవకాశం లేకుండా పోతుంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో సాక్ష్యం పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్ధశ కలగనుంది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఎంతో మేలు జరగనుంది.

# వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవం



వైరా, మే14,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం వివాహ వార్షికోత్సవం నిర్వహించారు. బలయన్ అబ్బూరి రమేష్ ఎల్ఐసి ఏజెంట్, శ్రీదేవి దంపతుల(కూతుర్లు హర్షిత, ప్రణతి) పెళ్లిరోజు పురస్కరించుకొని మాతృదినోత్సవం సందర్భంగా అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు, దైవం మొదటిస్థానం అని, అమ్మ, పిల్లలకు గురువు అని, అమ్మ ప్రేమ అనంతమని, అమ్మ ప్రేమ మార్కెట్‌లో దొరకనిది అని, అమ్మ రుణం వేయి జన్మలు ఎత్తిన రుణం తీర్చుకోలేనిది అని, అమ్మ లేకపోతే ఈ సృష్టి లేదు అని, తల్లి ప్రేమ పిల్లలపై చనిపోయేంత వరకు కూడా ప్రేమ చూపిస్తుందని ఆ భగవంతుడ్ని కూడా కన్నది అమ్మ అని కొనియాడారు. ఆదివారం 11 మంది మహిళ మూర్తులు నూకల రోశమ్మ, కర్నాటి కోటేశ్వరమ్మ, ఎడవల్లి కుసుమ, మిట్టపల్లి జయలక్ష్మి, సింగు నాగమణి, రాయపూడి రాజేశ్వరి, బండారు సత్యవతి, పూర్ణకంటి వజ్రమ్మ, మడక లక్ష్మి, ఎండు సరోజమ్మ, మహిళా మూర్తులను వైరా సాయినగర్ శ్రీసాయిబాబా కళ్యాణ మందిరం నందు పండ్లు పంచి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు చాలా సంతోషించారు. ఈ సంతోషం వెలకట్టలేనిదని అనాననరు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజినల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, నూకల వాసు, వజినేపల్లి చక్రవరినత, రాయపూడి నారాయణరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, పూర్ణకంటి దాసు, నూకల అన్నపూర్ణ, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, గూడూరు కృష్ణమూర్తిసింగ్, నాగేశ్వరరావు, యోగా గురువు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు

## తెలంగాణలో కూడా రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే





కామేపల్లి, మే 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సంబురాలు అంబరాన్ని అంటాయి. కర్ణాటకలో అధికార బీజేపీని మట్టి కరిపించి హస్తం పార్టీ ఒంటిచేత్తో ఘన విజయంను సాధించడంతో ఆనందోత్సాహంతో విజయోత్సవ సంబురాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, యువజనులు, అనుబంధ సంఘాల బాధ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ళగూడెం ప్రధాన సెంటర్‌లో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య సారథ్యంలో టపాసులను పేల్చి సందడి చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల పార్టీ ఆధ్వర్యంలో పాత లింగాల, కొత్త లింగాల నుండి మండల కేంద్రమైన కామేపల్లి వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, అప్పన పిచ్చయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి ముక్తి సాంబశివరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన నాయకులు మాలోత్ బావుసింగ్, ఆలోత్ మోహన్, మాలోతు ప్రేమ్‌కుమార్, ఆలోత్ శివ, లావుడ్యా వినోద్, గండు సాగర్, భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, బండి నర్సింహారావు, అజ్మీర శివ పాల్గొన్నారు.

# ధాన్యం వేగవంతం చేయాలి...రైతులకు ఇబ్బందులు కలుగవద్దు



దేవరకొండ,14మే,ప్రభాతవార్త: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31వరకు పూర్తి చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు, లారీల కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సుదీర్ఘంగా

ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి మిల్లుకు 150శాతం ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. మిల్లర్లనుంచి ట్రక్ షీట్‌వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ఇంప్రూవ్ కాకపోతే సంబందితులు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు క్షేత్ర స్థాయిలో ఏమైన ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కారం చూపేందుకు వీలుగా అధికారులు తరచుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేసేమిల్లులకు తహసీల్దార్‌లను ఇన్చార్జిలుగా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతలనుండి ధాన్యం కోతలు విధించకండా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు , నింబంధనల ప్రకారమే క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. లారీల సంఖను పెంచి వేగవంతంగా ఎగుమతి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌లపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో జెసి చంద్రశేఖర్, ఆర్డీవో ప్రతాప్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, తూం నాగార్జునరెడ్డి, ముక్కమల్ల బాలయ్య, వెలుగురి వల్లపురెడ్డి, తహసీల్దార్‌లు, పిఏసిఎస్ సిఓలు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌లు , తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## యువకుడ్ని పట్టుకున్న పోలీసు బృందం



ఖమ్మం (రూరల్), మే 14, ప్రభాతవార్త : ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 1:30గంటలకు ఇంట్లో నుండి బయటకు వెళ్ళి ఆదివారం ముదిగొండలో దొరికిన గూడూరు మహేష్ (17) ఇంటర్ సెంకడ్ ఇయర్ చదువుతున్నారు. ఇంటర్‌లో ఒక సబ్జెక్ట్ పెల్ అవడం వల్ల అమ్మ మందలించడంతో ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయాడు. రూరల్ ఎస్ఐ ఎన్ వెంకటకృష్ణ, కానిస్టేబుల్ లింగయ్యలు మహేష్‌ను తక్కువ సమయంలో దొరకపట్టారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో వరిపొలం దగ్ధం

ములుగు, మే 14, ప్రభాతవార్త : ములుగు మండలం అబ్బాపురం గ్రామంలో మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సాంబ శివ రెడ్డి అనే రైతు వరిపొలం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన పంట పొలాన్ని పరిశీలించి రైతుకు ధైర్యాన్ని అందించారు. అక్కడి నుండే మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో ఫోన్‌లో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేసి, పంట నష్టం కింద తక్షణం పరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేష్, ములుగు మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు రాజా హుస్సేన్, రైతులు సమ్మిరెడ్డి, నారాయణ రెడ్డి, రమణా రెడ్డి, గూడెపు కర్నాకర్ రెడ్డి, శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త రెజర్లపై (కుస్తీ) లైంగికదాడులకు పాల్పడుతున్న ఎంపి బ్రిజ్ భూషణ్‌చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నిందితులపై చర్యలు తీసుకోవాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నాలుగు నెలల క్రితం కొన్ని వారాల పాటు దీక్ష చేపట్టిన సమస్యను ఇంత వరకు పరిష్కరించలేదనా న్నరు. మహిళ రెజర్లను(కుస్తీ) పట్టించుకోని కేంద్రప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వారి కోరికలను మన్నించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకులు సంధ్య, పిచ్చమ్మ, త్రిష, సహానిరెడ్డి, పావని, లక్ష్మి, రమణ, మారెమ్మ తదితరులు ఉనా న్నరు.

## ఘనంగా హనుమాన్ జయంతి- ఆలయాలలో కిక్కిరిసిన భక్తులు

నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాలలో భక్తులతో కిక్కిరిసి పోయాయి. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, పాత నేరేడుచర్లలోని అతిపురాతనమైన ఆంజనేయస్వామి ఆలయంలోపూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, ఓంకార్‌శర్మ, లక్ష్మినరసింహాచార్యులు, సంతుఅయ్యగారులు ఆంజనేయ స్వా మి విగ్రహానికి సింధూరం పూసి తమలపాలకులతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు నిరంతరం పర్యవేక్షించారు.




# పవిత్ర పుణ్య క్షేత్రంలో ట్రస్ట్ ఏర్పాటు చేయటం అభినందనీయం

**-బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

**-భూమి పూజలో పాల్గొన్న పుట్ట మధు**



*కాటారం, మే 14, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మున్నూరూ కాపు నిత్య అన్నదాన సత్రం భూమి పూజా కార్యక్రమంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్ధన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ..ట్రస్ట్ బోర్డులో శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వయసులో చిన్నవాళ్లు అయిన ఇలాంటి పవిత్ర పుణ్య క్షేత్రంలో ట్రస్ట్ ఏర్పాటు చేయటం అభినందనీయం అని అన్నారు. సేవ చేస్తాం, ఆత్మగౌరవాన్ని నిలుపుకుంటాం అని వచ్చినపుడు వారికి భరోసాను ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి తనవంతు సాయం అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో భవన నిర్మాణానికి మావంతు సహాయ సాకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కాపు రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల కిరణ్, దామరకుంట ఎంపిటీసీ బాసాని రవి, సర్పంచ్ బాసాని రఘువీర్, ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన-రాజేష్, ఐలి రాజబాపు, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, కాళేశ్వరం దేవస్థాన ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పెండ్యాల మమత-మనోహర్, మహదేవపూర్ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, కాళేశ్వరం సర్పంచ్, ఎంపిటీసీ వెన్నపురెడ్డి వసంత, రేవెళ్లి మమత-నాగరాజు, దేవస్థానం డైరెక్టర్‌లు కుంభం పద్మ, కలికోట దేవేందర్, అడుప సమ్మయ్య, దేవుడా శ్యామ్ సుందర్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షులు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ దబ్బెట రవీందర్, బిఆర్ఎస్ బిసీసెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపురావు, దేవస్థానం మాజీ ఛైర్మన్ పోత వెంకటస్వామి, మున్నూరూ కాపు సంఘం కాటారం, మహదేవపూర్, పలిమెల మండలాల అధ్యక్షులు తోట కోటేశ్వర్, సాగర్ల రాజు, పెరక చంద్రమోహన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు కూరతోట శ్రీహరి, పుల్లెల కిరణ్, చిలం లక్ష్మణ్, తుంగల రమేష్, నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, చకినారపు చంద్, చింతకుట్ల సతీష్, సుంకే అనిల్, బొల్లం రాజశేఖర్, మున్నూరుకాపు సంఘం నాయకులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సిఎం కప్ క్రీడల నిర్వహణ

*కాటారం, మే 14, ప్రభాతవార్త*

నేడు సిఎం కప్-2023 క్రీడల నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ప్రారంభించనున్నట్లు కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ హజరౌతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తాసీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్‌లు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున క్రీడాకారులందరూ ఉదయం 6గంటల లోపు క్రీడా మైదానాన్ని చేరుకోవాలని యంపిడిఓ శంకర్ నాయక్ కోరారు. యంపిటీసీలు, సర్పంచ్‌లు, క్రీడాభిమానులు, అధికారులు సకాలంలో చేరుకొని క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యంపిడిఓ శంకర్ నాయక్ కోరారు.

## పుట్ట మధు ఆధ్వర్యంలో బిపి మండల్ పోస్టర్ ఆవిష్కరణ

*కాటారం, మే 14, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్ధన్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌ల సమక్షంలో ఓబిసీ రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ విగ్రహావిష్కరణ మంథనిలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రేపు మంథనిలో పుట్ట లింగమ్మ చిరిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు దబ్బెట రాజేష్, నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, ఊర వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాంజనేయ స్వామి జయంతి వేడుకలు

*చుంచుపల్లి, మే 14 - ప్రభాతవార్త:*

మండలంలోని రామాంజనేయకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామాంజనేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.



## పూజల్లో పాల్గొన్న గడల

*కొత్తగూడెం టౌన్, మే 14 - ప్రభాతవార్త:*

కొత్తగూడెంలోని శ్రీ శంకరాచార్య శ్రీ విద్యాపీఠంలో తెలంగాణ రాష్ట్రహెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు ఛైర్మన్ గడల శ్రీనివాసరావు దుర్గామాతను దర్శించుకున్నారు. శంకరమఠం గురువు అయిన ప్రముఖ విధ్వాంసులు, గౌరవ డాక్టరేట్ గ్రహీత కొచ్చర్ల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం చేశారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఏరియాజీఎం

*కొత్తగూడెం టౌన్, మే 14 - ప్రభాతవార్త:*

రుద్రంపూర్‌లోని శ్రీ సీతారామ దేవాలయంలో రుద్రంపూర్ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ తరపున 108 పర్యాయాలు హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్ కుటుంబ సమేతంతా పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, సర్పంచ్ గుమ్మడి సాగర్, దేవాదాయ ధర్మకర్త కమలాకర్, ఆలయ అధ్యక్షుడు ఉపేందర్, ఆలయ సలహాదారు లట్టి జగన్‌మోహన్, భక్తులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో డబుల్ ఇంజన్ బీజేపీని ఢీ కొట్టిన కాంగ్రెస్

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్**

*పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:*



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక గెలుపు దేశానికి ఓ సందేశం అని, వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని అన్నారు. ఇక బీజేపీ, బీఆర్ఎస్‌లకు కాలం చెల్లించదని, రాబోయేది కాంగ్రెస్ పాలననేనని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో డబుల్ ఇంజన్ బీజేపీ అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారన్నారు. కర్ణాటకలో మోది పదిసార్లు రోడ్‌షోలు చేసినా ప్రజలు పట్టించుకోలేది, రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిందని అన్నారు. కర్ణాటకలో పార్టీకి మంచి మెజార్టీ ఇచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- పాపకొల్లులో వైభవంగా శోభాయాత్ర**

*జూలూరుపాడు, మే 14 - ప్రభాతవార్త:*



హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని పాపకొల్లు గ్రామంలో భక్తిశ్రద్ధతలో ఘనంగా నిర్వహించారు. గుండెపుడి, వెంన్నపాలెం గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. పాపకొల్లు గ్రామంలోని ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం నుంచి ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులతో కలిసి హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, బానోత్ సక్రు నాయక్, కడియాల పుల్లయ్య, అరిగెలా నరసింహారావు, పూసల శ్రీనివాసాచారీ, ఉరిమెళ్ల రామారావు, కృష్ణయ్య, రామిశెట్టి రాంబాబు, వందనపు నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

*చుంచుపల్లి, మే 14 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్ పంచాయతీలోని రాంనగర్‌లో నాగుబండి రాంబాబు సూపర్ మార్కెట్‌లో చుంచుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ చిత్రపటానికి పూలమాల వేసి సంఘం పెద్దలు నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పెద్దలు పళ్లు, మజ్జిగ భక్తులకు పంపిణీ చేశారు.



# ప్రజాస్వామిక హక్కుల గొంతుక ప్రొఫెసర్ బుర్ర రాములు

**-ఎన్‌సీఈఆర్‌టి ప్రొఫెసర్ బుర్ర రమేష్**




*ఎడ్యుకేషన్ కేయూ, మే14 (ప్రభాతవార్త) :* నేటి సమాజంలో అణచివేయబడుతున్న అణగారిన వర్గాలకు అండగా ఉంటూ ఆధిపత్య ప్రభుత్వాలను ప్రశ్నించి నిలిచిన ప్రజాస్వామిక హక్కుల గొంతుక ప్రొఫెసర్ బుర్ర రాములు అని ఎన్‌సీఈఆర్‌టి ప్రొఫెసర్ బుర్ర రమేష్ పేర్కొన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ సెమినార్ హాల్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) కేయూ కమిటీ ఆధ్వర్యంలో దివంగత మానవ హక్కుల నేత ప్రొఫెసర్ బుర్ర రాములు 12వ యాది సభ ఆదివారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భోపాల్ ఎన్‌సీఈఆర్‌టి ప్రొఫెసర్ బుర్ర రమేష్ మాట్లాడుతూ కేయూలో విద్యార్థిగా విద్యార్థి సంఘం అధ్యక్షునిగా 8వ దర్శకములోనే ప్రజాస్వామిక దృక్పథంతో ఆనాడు విద్యార్థులను ఏకంచేసి నాటి పాలకులకు వ్యతిరేకంగా కాకతీయ యూనివర్సిటీని దేశంలోనే ప్రగతిశీల ఆలోచనలకు వేదికగా నిలుపడంలో ఆయన పాత్ర కీలకమైనదని వారు అన్నారు. అటువంటి విద్యార్థి నాయకుల గురించి మీర్దాల్ అనే సామాజిక తత్వవేత్త "ఇంఢియా అవైటెడ్" అనే పుస్తకంలో కొనియాడడం గమనించదగిన విషయం అని వారు తెలిపారు. వరంగల్ కేంద్రంగా పీడీత ప్రజల సమస్యలపై తన గొంతును వారికి అందించి తన జీవితాంతం పేద ప్రజల కోసమే పరితపించిన హక్కుల చిరునామా ప్రొఫెసర్ రాములు అని అన్నారు. తన కార్యాచరణతో హక్కుల ఉద్యమాన్ని విస్తరింప చేయడంలో హక్కుల మేధావి బాలగోపాలతో దేశం మొత్తం తిరిగి అక్కడి ప్రజల హక్కులకు అండగా నిలిచిన యోధుడు ప్రొఫెసర్ రాములు అని, అంతేగాకుండా ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమానికి యూనివర్సిటీలు వెన్నుదన్నుగా నిలబడినప్పుడు విద్యార్థులకు మనోధైర్యం ఇచ్చి సీమాంధ్ర ప్రభుత్వాల వివక్షతను దుయ్యబట్టి ఆనాటి తెలంగాణ రాజకీయ పార్టీల గులాబీ స్వభావాన్ని ప్రశ్నించిన హక్కుల నేత ప్రొఫెసర్ రాములు అని తెలిపారు. నిరంతరం మానవ జీవితంలోని హక్కుల గురించి ఒకే మనిషికి ఒకే విలువ కోసం కొట్లాడాలని అదే బుర్ర రాములుకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి పీడీఎస్‌యు కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్ అధ్యక్షత వహించగా మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర నాయకులు బండి కోటేశ్వర్, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సాధు రాజేష్, పీడీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ కన్నా, జిల్లా అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించగా బుర్ర రాములు కుమార్తె బుర్ర సృజన, మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బదావత్ రాజు,హరికృష్ణ, దర్గా సాంబయ్య, రంజిత్, శివ, అర్జున్,మహేష్,వంశీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

*రాయపర్తి, మే 14, (ప్రభాతవార్త)*




తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిఅండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని బాలునాయక్‌తండా గ్రామ సర్పంచ్ బానోతు జగన్ నాయక్ మాతృమూర్తి బానోతు సత్తెమ్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడీవో జీ.కిషన్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరు యాదగిరిరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


# క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం




*ఎడ్యుకేషన్ కేయూ, మే14 (ప్రభాతవార్త) :* క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట నర్సయ్య లింగం అన్నారు. వాసవిక్లబ్ రీజియన్ నాల్గవ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నగరంలోని సీకెఎం కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన రీజియన్ స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసి మారథాన్, చెస్, షటిల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తూ మాట్లాడారు. కోవిడ్ తరువాత ఆరోగ్య పరిస్థితులలో చాల మార్పులు వచ్చాయని, వయసుతో నిమిత్తం లేకుండా రోగాల బారిన పడుతున్నారన్నారు. మహిళలు కూడా తమ ఆరోగ్య పరిరక్షణలో వ్యాయామం ముఖ్య భాగం చేసుకోవాలని అన్నారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ కూడా చేశారు. రీజియన్ మొదటి మహిళా వల్లాల జైలజ, వాసవిక్లబ్ వరంగల్ కోశాధికారి గన్ను సంపత్‌కుమార్, వాసవి క్లబ్ ప్రతాపరుద్ర కార్యదర్శి టి.రమేష్‌బాబు, వాసవిక్లబ్ అభ్యుదయ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవిక్లబ్ వనిత క్వీన్స్ అధ్యక్షులు తాటికొండ కృష్ణవేణితోపాటు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటగా మారథానన పందెంను కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.శశిధర్ జెండా ఊపి ప్రారంభించారు. చెస్ పోటీని దొడ్డ మోహన్‌రావు ప్రారంభించగా, షటిల్ పోటీలను జెసీఐ ప్రతినిధి కార్తిక్ సుతారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొద్ద మోహన్, వల్లాల నాగేశ్వర్‌రావు, పుల్లూరు కిశోర్, రేగొండ రమేష్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

*రాయపర్తి, మే 14, (ప్రభాతవార్త)*



మండలంలోని బురాన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి రవిగౌడ్ సరితల కూతురు శ్రావణి సురేష్‌గౌడ్‌ల వివాహం ఆదివారం బురాన్‌పల్లి గ్రామంలో జరుగగా వివాహ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసల మదు, సర్పంచ్ సుధుల దేవేందర్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, బిజ్జల సోమయ్య యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



*ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):* హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా శ్రీరాంనగర్ రోడ్‌నెం.9లో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి అభయ ఆంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు మళ్లపూడి లక్ష్మీనారాయణ మదు శర్మలు అష్టోత్తర శతకలు, తమలపాకులతో అభయ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పులిహోర వితరణ చేశారు. శ్రీ అభయ ఆంజనేయ ఆలయం కమిటీ అధ్యక్షులు దాసరి వెంకన్న, కార్యదర్శి గుడిపూడి మాదవరావులు మాట్లాడుతూ.. అపార కరుణ, అంకితభావనికి ప్రతీక హనుమాన్ జయంతి అని, ఆంజనేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి కోటయ్య, ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీను, సహాయ కార్యదర్శి నాంచారయ్య, అర్థిక కార్యదర్శి సారిక నర్సయ్య, ఇసి మెంబర్లు చల్లా కృష్ణారెడ్డి, మారగాని నాగబాబు, గుర్రం ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు 20వేల విరాళం

*రాయపర్తి, మే 14, (ప్రభాతవార్త)*



రాయపర్తి మండలంలోని కేశవపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీమ్రావు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు రాయపర్తి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి 20వేలు విరాళంగా అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు సారథ్యం వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం కేశవపురం ప్రతినిధులు, చిలుముల రమేష్, చిలుమల్ల కృష్ణ, తాళ్ల రాజుల బృందం విజ్ఞప్తి మేరకు రూ. 20వేల నగదును అందజేశారు.

## సిద్దార్థ గురుకులంలో క్రీడా పోటీలు

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో భారతి తెలిపారు. సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 15, 16, 17 తేదిల్లో జరుగనున్నాయి. ఇందుకు గాను తొలుత కస్తూర్బా గాంధీ గురుకులాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా క్రీడాకారుల సౌకర్యార్థం ఇట్టి పోటీలు సిద్దార్థ గురుకులంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండల స్థాయిలో జరిగే పోటీలకు ఆసక్తి గల యువతీ యువకులు వినియోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు.

### సోనికుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్ జిల్లా అధ్యక్షులు

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని కుటుంబాన్ని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నాడెం శాంతికుమార్ ఆదివారం పరామర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయకుండా ఇబ్బంది పెట్టడం వల్లనే ఖానాపురం మండలం రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరి సోని శుక్రవారం నాడు ఆత్మహత్య చేసుకుందన్నారు. వెంటనే ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చి సోని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూనె నర్సయ్య, జిల్లాపల్లి దినేష్, శివ, చంద్రమౌళి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సోని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని మృతికి బిఆర్ఎస్ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నేటికి బలవన్మరణాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బైరి సోని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వెంటనే విధుల్లో చేరాలని హెచ్చరించడం సరికాదన్నారు.

# నాటి కలనెరవేరుతున్న వేళ

## -ఎంపిపి సునిత ప్రవీణ్‌గౌడ్



నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త

70 ఏండ్ల గ్రామ ప్రజల నాటి కళ నెరవేరుతున్న వేళ ఆనందంగా ఉందని ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామంలోని ఆదివారం సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి అధ్యక్షతన ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రేలకుంట గ్రామం నుండి ఊరచెరువు కట్టమీదుగా ముచ్చింపుల గ్రామం వరకు రెండు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరి అయిందని ఆమె పేర్కొన్నారు. మరోపక్క ముచ్చింపుల గ్రామం నుండి బోల్లోనిపల్లి వరకు వెల్లే బీటీ రోడ్డు వరకు, నిధులు మంజూరి అయినట్లు పనులు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. అదేవిధంగా జంగిల్ కటింగ్ పనుల కోసం ఇతర పనుల కోసం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చివర చూపి నిధులను మంజూరి చేయడం అభినందనీయమన్నారు. త్వరలో ఈ రెండు బీటీ రోడ్ల పనులు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం అవుతాయన్నారు. ఈ పలు అభివృద్ధి పనులు ఎండాకాలం ముగిసే లోపు పూర్తయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఒకేసారి రెండు రోడ్లు మంజూరి కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. 70 ఏండ్ల కళను ఎమ్మెల్యే నిజం చేశారని గ్రామస్తులు ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కక్కెర్ల కృష్ణ, సాంబయ్య, ఉపసర్పంచ్ కృష్ణవేణి, శ్రీను, మోహన్, రమేష్, సమ్మయ్య, బిక్షపతి, కుమారస్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు దొంతి ఆశీర్వాదం



నర్సంపేట, మే 14, ప్రభాతవార్త

మండలంలోని ఆకులతండా గ్రామానికి చెందిన ధారవత్ బుల్లి-నరసింహనాయక్ దంపతుల కుమారుడు దేవేందర్-మౌనికల వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, ఆకులతండా గ్రామ పార్టీ అధ్యక్షులు కూకట్ల శ్రీను, ఆకులతండా గ్రామ సర్పంచ్ బానోతు రాము, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చింతల క్రాంతిరెడ్డి, రాములునాయక్‌తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మత్రు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతముగ్దుంపురంలో మహాఅన్నదాన ం



చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామానికి చెందిన శివాని విద్యా సంస్థల డైరెక్టర్ ననుమాస శ్రీదేవి- రమేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చారు. స్థానిక అంజనేయస్వామి ఆలయం వద్ద ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకొని ఐక్యమత్యాన్ని చాటుకోవాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ములుక ఐలయ్య, రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం తగదు

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త



ఒకే రెవిన్యూ గ్రామ పరిధిలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తగదని సొసైటి డైరెక్టర్ ఎడ్ల మంజుల అన్నారు. చెన్నారావుపేట సొసైటి పరిధిలో వరి, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇదే కాక సొసైటి పరిధిలోని పలు గ్రామాల్లో సొసైటి అనుమతి లేకుండానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వీటి ద్వారా సొసైటి ఆధాయానికి గండిపడే అవకాశం ఉందన్నారు. సొసైటి మనుగడ దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అలాగే జోజిపేట నారాయణతండాలో సొసైటి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు అమీనాబాద్ సొసైటి పరిధిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సొసైటి చైర్మన్ మురహరి రవి తెలిపారు. ముందుగా సొసైటి పరిధిలోని తిమ్మరాయినిపహాడ్‌లో ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం అమీనాబాద్ గ్రామ పరిధిలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవానికి మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తున్నందున ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.




## మంజునాథ గోశాల ఆధ్వర్యంలో పశువుల పంపిణి



నెక్కొండ, మే 14, ప్రభాతవార్త

మంజునాథ గోశాల ఆధ్వర్యంలో గ్రామ గొడొలకుంట మండలం నెక్కొండ సందర్భంగా లేగ దూడలూ పంపిణీ కార్యక్రమంలో 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణి చేశారు. తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్‌అగర్వాల్ ఆఫీసు సూపరింటెండెంట్ దుర్గం రోజా తెలంగాణలో వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల రైతులకు లేగదూడలు పంపిణి చేయడం జరిగింది. గ్రామ రైతులు, పశువులకు, దాన లేకపోయినా గోశాల ఫెడరేషన్ తరుపున అందించడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ పిలుపునిచ్చారు. పశువులకు నీటి తొట్టిలు అక్కడక్కడ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్‌లకు సూచనలు సలహాలు ఇచ్చారు. కొద్ది రోజుల్లో బక్రీద్ ఉంది గనుక పశు సంపదను అక్రమంగా కబేళ్లకు తరళించి పశు సంపదను అంతమొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ కానీ గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు ఎవరైనా పశువులను కబేలాలకు తరళించినట్లు గోశాల ఫెడరేషన్‌కు తెలియజేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోడుతా3యన్నారు. తళిస్తున్నటువంటి సమాచారం. తెలియజేసిన గ్రామస్తులైన ఎవరికైనా సరే తగిన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. ప్రజలందరు 1962 అంబులెన్స్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొడులకొంట గ్రామ సర్పంచ్ సరోజ, గోశాల ప్రతినిధి వెంకన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## త్వరలో పోడు పట్టాల పంపిణి

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో త్వరలో ఎస్టీ పోడు భూముల రైతుల కళ నెరవేరబోతున్నట్లు 95 శాతం మంది రైతులకు త్వరలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా పట్టాలు అందించబోతున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి వారంలో పట్టాల పంపిణి ప్రక్రియ ప్రారంభమవుతుందని, 3371 మంది రైతులకు గాను 7333 ఎకరాల విస్తీర్ణంలో పట్టాల ముద్రణ పూర్తి అవతుందని త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 95 శాతం మంది రైతుల పట్టాలు పంపిణి సిద్దంగా ఉన్నట్లు ఇంకా 360మంది రైతుల పట్టాలు పరిశీలనలో ఉన్నట్లు ఎస్టీయేతర, బీసీ, ఇతర కులాల సర్వే పూర్తి... వీటికి సంబంధించి హద్దులను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని బీసీ, ఇతర కులాల పట్టాలపైన త్వరలో తెలంగాణ ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ ఆర్థిక సహాయం



నర్సంపేట, మే 14, ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్సీకాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన బొల్ల రాజు-రమ కూతురు సుచరిత- అనుదీప్‌ల వివాహానికి మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్ ఆర్థిక సహాయంగా పుస్తె మట్టెలు ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు.

## లక్ష్మీదేవిపేటలో ఘనంగా మాతృ దినోత్సవం



వెంకటాపూర్, మే 14, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాజేశ్వర్‌రావు పల్లె గ్రామంలో ఆదివారం మాతృ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. టీయుడబ్ల్యూజేయు నాయకురాలు, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల ఇందిరా దేవి ఆధ్వర్యంలో తల్లులు సమావేశమై కేక్ కట్ చేశారు. తల్లులకు వారి కుమార్తెలు, కుమారులు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మాతృమూర్తులు ఆనందోత్సాహాలతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు గాజర్ల సరోజన, జోడు తులసి, బిక్కినేని సుజాత, కాసాని సరస్వతి, కాసాని రాజ్యం, చంద్రగిరి పద్మ, కాసగోని అనూష, గట్టు భారతి, గౌని లక్ష్మీ, బాలాజి అరుణ, పంజవేని స్వరూప, దయ్యాల సోమలక్ష్మీ, బాలాజి సరోజన తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త



## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఏటూర్‌నాగారం, మే 14, ప్రభాతవార్త: స్థానిక మండల కేంద్రంలోని ఒడ వాడలోని హనుమాన్ స్వామివారి దేవాలయంలో ఆది వారం హనుమాన్ జయంతి వేడు కలు అత్యంత వైభవంగా జరిగా యి. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజ లు, పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాపన్న గురుస్వామి, భక్తులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు లో గల భక్తఆంజనేయ స్వామి, ఒడవాడలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలకు హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీలు ఆల యాలను ఒక రోజు ముందునుండే విద్యుత్ దీపాల అలంకరణ, మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం నుండి గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పొటెత్తారు. ఒడవాడలో అర్చకులు సందీప్, పాపన్న గురు స్వామి, కమిటీ ఆధ్వర్యంలో, క్రాస్ రోడ్డు నందు గల ఆలయంలో ఎల్లా ప్రగడ సూర్యనారాయణ శర్మ, మణిశర్మ, రామ్మూర్తి శర్మ, కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తు లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆయా దేవాల యాల్లో అన్నదానాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమా నికి రెండు చోట్ల సుమారుగా 2000 మం దికి పైగా భక్తులు విచ్చేసి ప్రసాదాన్ని స్వీకరించారు.

## యూడైస్ అప్‌డేట్ 15లోగా పూర్తిచేయాలి

### ఎంఈఓ సామల శ్రీనివాస్



ములుగు, మే 14, ప్రభాతవార్త : ములుగు, వెంకటాపూర్ మండలాల అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యూడైస్ అప్‌డేట్ ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ తెలిపారు. అప్‌డేట్ పూర్తి చేయాలని జూమ్ మీటింగ్‌లో డీఈఓ ఆదేశించారని ఆయన పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అప్‌డేట్ అయ్యేలా శ్రద్ధ చూపాలని అన్నారు. సిఆర్‌పిలు విధిగా ఇప్పటి వరకు ఇంకా మొదలుపెట్టని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించి పూర్తి అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## ఏజెన్సీ ప్రజలను మైమరిపించిన మదర్స్‌డే

### -ఏజెన్సీ మాతృమూర్తులకు మదర్స్ డే సందర్భంగా అభినందనలు
### -కన్నతల్లి ప్రేమకు పిల్లలు అంకితం కావాలి
### -ఏటూరునాగారం కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి



తాడ్వాయి, ప్రభాతవార్త : ప్రపంచ మదర్స్‌డేను పురస్కరించుకుని ఏజెన్సీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏటూరునాగారం బ్లాక్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి అభినందనలు తెలియజేశారు. తాడ్వాయిలో విలేకర్లతో మాట్లాడుతూ .. మదర్స్‌డే అనేది సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని అన్నారు. పూజించే దేవుళ్ళ తరువాత జన్మనిచ్చిన తల్లిదండ్రులే దేవుళ్ళతో సమానమని పూర్వీకులు చెప్పిన సందర్భాలను ఈ మదర్స్‌డే గుర్తు చేస్తుంది. తమ పిల్లలు సంతోషంగా ఉండాలని జన్మించిన తరువాత నుండి తమ పిల్లలు ప్రయోజకులు అయ్యే వరకు కంటికి రెప్పలా చూసుకుని ప్రపంచమే తమ పిల్లలుగా భావించుకునే తల్లిదండ్రులకు ఇదొక వరంగా మారిందని అన్నారు. ఈ మదర్స్‌డేను పురస్కరించుకుని ఏజెన్సీలోని యువతీ యువకులు చదువుకున్న విద్యావేత్తలు, మేధావులు ఈ రోజున తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరించుకుంటూ పూజించాల్సిందిగా కోరారు. పిల్లల జన్మ అనేది తల్లిదండ్రులకు ఒక వరంగా మారిందన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త: వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోటగిరి నరేష్ చెల్లెలు, అఖిల (ప్రసన్న) నాగరాజు గౌడ్ వివాహ వేడు కకు ఆదివారం ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడుల లింగాల రమణా రెడ్డి హాజరై, నవ దంపతులను ఆశీర్వ దించారు. అనంతరం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు గంగారం, మండల ఇంచార్జ్ మల్క రమేష్, పాలంపేట మాజీ సర్పంచ్ పోతుల సత్యం, శేఖర్, ప్రముఖులుపాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాకేష్

ములుగు, మే 14, ప్రభాతవార్త : ఎండల తీవ్రత అధికంగా ఉండటం కారణంగా డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కిరణ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండటం కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పరీక్షలు వాయిదా వేయాలని లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన గోవింద్ నాయక్

ములుగు, మే 14, ప్రభాతవార్త :



ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లాలో పలువురి వివాహ వేడుకలను హాజరై ఆశీర్వదించారు. వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొలనుపాక రమాదేవి-రాములు కుమారుడు వివాహం నల్లగుంట గ్రామానికి చెందిన మాన్యం లత-సాంబశివుడు కుమార్తె శ్రావణిల వివాహం, ములుగు మండలంలోని ఇంచర్ల ఎంఎస్ గార్డెన్స్‌లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు గోవింద్ నాయక్ హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అల్లీమియా, బాషాబోయిన పోశాలు, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

### -ఏజెన్సీ యువకుల కోసమే సీఎం కేసిఆర్ ఈ క్రీడలను ఏర్పాటు చేశారు
### -నేడు తాడ్వాయిలో సీఎం కప్ క్రీడోత్సవాలు



తాడ్వాయి, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలోని యువ క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొని గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఆలెం అప్పయ్య, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో సత్యఆంజనేయప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాడ్వాయిలోని ఆశ్రమ స్కూల్‌లో మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15,16,17 తేదీలలో తాడ్వాయిలోని ఆశ్రమ స్కూల్‌లో యువజన క్రీడోత్సవాలు నిర్వహించబడతాయని అన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రీడలను నిర్వహిస్తున్నారని మండలం పరిధిలోని యువకులు అన్ని గ్రామాలకు చెందిన వారు ఈ క్రీడల్లో పాల్గొన వచ్చునని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని అన్నారు.

# లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరని గ్రామీణరోడ్డు



**దంతాలపల్లి, మే14, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల రోడ్లను అభివృద్ధి పరిచేందుకు లక్షలాదిరూపాయలు వెచ్చిస్తున్నప్పటికి శాశ్వత పనులు చేయకపోవడంతో దంతాలపల్లిమండల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నారు. నియోజకవర్గంలో మూడు జిల్లాలకు కూడలిగా ఉన్న దంతాలపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలకు గతంలో రోడ్ల సౌకర్యం కల్పించినప్పటకి నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ముఖ్యంగా దంతాలపల్లి నుండి కొమ్ములవంచ, తూర్పుతండా నుండి రామవరం, వేములపల్లి నుండి దొనకొండ, రేపోని నుండి లక్ష్మిపురం తదితర గ్రామాలకు సరైన రోడ్లు లేకపోవడంతో గ్రామాలకు బస్సులు రావాలంటే ఆర్టీసి డ్రైవర్లు జంకుతున్నారు. గతంలో ఉల్లెపెల్లి, రామవరం, రేపోని, నిజానపురం, ఆగపేట గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అయితే గత రెండుసంవత్సరాలుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరుగడంతో బస్సులు నామమాత్రంగానే నడుస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం సంబందిత సమస్యలను పరిష్కరించి సంబందిత గ్రామాలతో పాటు శివారు తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వరికోత మిషన్‌ల కొరతతో రైతులు ఆందోళన

## రామప్ప ఆయకట్టులో వరికోతలు ప్రారంభం



**వెంకటాపూర్, మే 14, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో గత రెండు రోజులుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఆయకట్టు పరిధిలో వరికోత మిషన్‌ల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే మేజర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో ఒకటైన రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో ఈ సంవత్సరం అధికారికంగా 5,600 ఎకరాలు, అనధికారికంగా మరో 2500 ఎకరాల ఆయకట్టులో వరిసాగు చేశారు. రామప్ప ఆయకట్టు పరిధిలో పాలంపేట, లక్ష్మీదేవిపేట, నల్లగుంట, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపల్లె, రామంజపూర్, వెళ్తుర్లపల్లె, నారాయణగిరి పల్లె తదితర గ్రామాల రైతులు బిపిటి, జెజిఎల్, 1001, 1010 తదితర వరి వంగడాలను సాగుచేశారు. వరిపొలాలు కోతలకు వచ్చిన క్రమంలో అకాల వర్షాలు రావడంతో వరిగొలుసుల నుండి వడ్లు రాలిపోయి రైతులు నష్టపోయారు. ఈ క్రమంలో వరిపొలాలు బురదమయం కావడంతో పొలాలు ఎండిపోయే వరకు కనీసం పది రోజులు పట్టింది. వరిపొలాలు ఒకేసారి కోతలకు రావడంతో వరికోత మిషన్‌లు కొరత ఏర్పడి రైతులు ఆవేదన చెందుతున్నారు. మిగతా ప్రాంతాల్లో ఉన్న వరికోత మిషన్‌లు రామప్ప ఆయకట్టుకు రావాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణలోనూ కర్ణాటక తీర్పే వస్తుంది

## కర్ణాటకలో పార్టీవిజయంపై నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్

**మహబూబాబాద్, మే14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక తీర్పు వెలువడనుందని జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలోని ఎరుకు నియోజకవర్గంలో బిజెపి తరుపు నుండి మాజీ మంత్రి, అత్యంత సంపన్నుడైన బిపి పటేల్ నిలబడగా అతనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సామాన్య నాయకుడు పోటీచేసి ఘనవిజయం సాధించాడంటే అక్కడి ప్రజలు బిజెపిని ఎంతగా తిరస్కరిస్తున్నారో అర్ధమవుతుందన్నారు. అంటే అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతటి అభిమానాన్ని చూపుతున్నారో దీనికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అధికార పార్టీ చేతులు తడుపాల్సిందే. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో సిఎం కేసీఆర్‌కు పాత కారు ఉండేదని దానిలో డిజిల్ పోయించడానికి కూడా డబ్బులు ఉండేవి కావని ఇప్పుడు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయె సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24లక్షల ఎకరాల భూమి ప్రజలకు ఇస్తే ఇప్పుడు రైతువేధిక, స్మశానవాటికల పేరుతో తిరిగి అట్టి భూములను బిఆర్ఎస్ లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిజిటల్ సర్వే చేసి ప్రతిగ్రామంలో ఏ ఒక్క రైతుకు గజం తేడా లేకుండా సరిచేసి శాశ్వత పట్టాపాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో గత 16రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెచేస్తుంటే వారి సమస్యను పట్టించుకోకపోవడమే కాకుండా వారిని విదుల్లో చేరాలని లేని పక్షంలో ఉద్యోగం ఊడుతుందని అల్టిమేటం జారీచేయడం ఎంటని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తిచేయలేదని, దీంతో నిరుద్యోగులు మానసికంగా ఒత్తిళ్లకు లోనై గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో సిఎం కేసీఆర్‌కు మాత్రమే 1వ తారిఖున జీతం వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం 15వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్వేల్ నుండి సిఎం కేసీఆర్ పోటిచేయనని అంటున్నాడంటే అక్కడ ఓడిపోతాననే భయంతో పోటీచేయట్లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి పోటిచేసినా ఓడిపోవడం ఖాయం అని అభివర్ణించారు. కేసీఆర్ పాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని, బిఆర్ఎస్ పార్టీ సముద్రంలో మునిగిపోయే నావలాంటిదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 80సీట్లు రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఓబిసి పట్టణ అద్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, రవినాయక్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జివోస్ నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**

టిఎన్‌జివోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా టిఎన్‌జివోస్ నాయకుల ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని అతిధి అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ టిఎన్‌జివోస్ సంఘానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వారి హయాంలో ఉధ్యోగుల సమస్యలు ఒక్కోటి పరిష్కారం అవుతున్నాయని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ రాష్ట్ర నాయకులు వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహా అధ్యక్షులు లావుడియా హేమానాయక్, సహాయ కార్యదర్శులు తోట చందర్ రావు, ధుర్గారావు, గంగాధర్, వెటర్నీ ఫోరం కార్యదర్శి సతీష్, మార్కెట్ ఫోరం నాయకులు శివ, యూనియన్ నాయకులు చిరంజీవి, శంకేసి రాజేశ్, గణేశ్, భరత్, ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో భద్రత కరవైన ఉద్యోగులు



## ములుగు ఎమ్మెల్యే సీతక్క

**గూడూరు, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు భద్రత కరవైందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడతాయని భావించిన ఉద్యోగులకు ప్రభుత్వ మొండి వైఖరి వల్ల నిరాశ నిస్పృహాలే మిగిలిపోయయాని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ సీతక్క అన్నారు. గూడూరులో ఐకెపి విఓఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న విఓఎలకు తన పూర్తి సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ ఉద్యోగాలకు భద్రత లభిస్తుందని, మెరుగైన జీవితాలు గడపవచ్చని భావించిన రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు ఆశ పడ్డారని, కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్న ఉదో ్యగుల గొంతులను బలవంతంగా నొక్కేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నిన్నటి వరకు తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయతి కార్యదర్శులను బెదిరించి, భయపెట్టి వారు విధుల్లో చేరే విధంగా వ్యవహరించారన్నారు. తమను సెర్ప్ ఉదో ్యగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉదో ్యగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్స్ న్యాయమైనవేనన్నారు. 28 రోజులుగా విఓఎలు చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే విఓఎలను చర్చలకు పిలిచి విఓఎల డిమాండ్లను పరిష్కరించాలని సీతక్క డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విఓఎలు సీతక్కకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, పిఎసిఎస్ వైస్‌చైర మ్రన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ముల్కనూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శనిగరం సదానందం కుమార్తె వివాహానికి ముఖ్య అతిదిగా పాల్గొని వివాహం ఆద్యంతం వారి కుటుంబంతో ఆనందంగా గడిపాడు. ఈ వేడుకలకు జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారపాటి మహెందర్



రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుల కార్యదర్శులు, కార్యకర్తలు అతితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం నూతన వ్యాపార ప్రారంభోత్సవాలు

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్లోని హంటర్రోడ్డు సంతోషిమాత గార్డెన్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని(ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే వరంగల్ చౌరస్తాలో గత కొన్ని సంవత్సరాలుగా జ్యువెలరి వ్యాపారంగంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందిన గణేష్ జ్యువెల్లరి వారు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ జ్యూవెలరీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన వ్యాపారాన్ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్, అనంతరం కాశిబుగ్గ వివేకనందా కాలనీ రోడ్డు నెంబర్-2లో హనుమాన్ జయంతి సందర్భంగా వేముల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరై అక్కడే ఉన్న కోతి విగ్రహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు నియోజకవర్గంలోని పలు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముష్కమల్ల అరుణసుధాకర్, చింతాకుల అనిల్, ఒని భాస్కర్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, క్యాతం రంజిత్, బొప్పారతి నరేష్, బాల మోహన్, ముల్క సురేష్, బాంబుల కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# నగరంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

## పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్రావు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా పలు హనుమాన్ దేవాలయాలలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో అన్న వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్రావు, ఈ సందర్భంగా ప్రదీప్రావు మాట్లాడుతూ మాలాధారణ చేసిన స్వాములకు, ప్రజలకు ఆ హనుమాన్ స్వామి దీవెనలు ఉండాలని స్వామివారు అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ



కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు కందిమల్ల మహేష్, తాబేటి వెంకన్నగౌడ్, జూలూరి నైనిష్, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలి



**ఖిలావరంగల్, మే14, ప్రభాతవార్త**
నేటి యువత ఆరోగ్యంపై దృష్టిపెడుతూ నిత్యం వ్యాయామం చేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం వరంగల్ చౌరస్తాలో మహ్మద్ మునిరుద్దిన్ ఏర్పాటు చేసిన జిమ్సెంటర్ను ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శరీరకంగా దృఢంగా ఉండాలంటే వ్యాయమం తప్పనిసరి అన్నారు. వ్యాయామాన్ని జీవితంలో నిత్యకృత్యంగా అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్సు దర్గా పిఠాధిపతి కుసురు పాషా సాహెబ్, కార్పోరేటర్ లు గందె కల్పననవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చల్లా దంపతులు

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందికొండ జైపాల్రెడ్డి కుమార్తె గీతారెడ్డి-శ్రవణ్రెడ్డి వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి, జెడ్పిటిసి, సమన్వయ కమిటి సభ్యులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద నివారణ చర్యలు



**నడికూడ,ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ఆదివారం పరకాల సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని కౌకొండ క్రాస్ రోడ్డు, ధర్మారం గ్రామం,వెల్లంపల్లి రోడ్డు పక్కన ఉన్న పొదలను,అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించి శుభ్రం చేయించడం జరిగింది.సీపి ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమం లో సెక్టార్ ఎస్సైలు ప్రశాంత్ బాబు,హరిక్రిష్ణ,శివక్రిష్ణ పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలకు పేరు నమోదు చేసుకోవాలి

-నడికూడ ఎంపిడివో రాజేంద్రప్రసాద్

**నడికూడ,ప్రభాతవార్త:**
సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 16 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు నడికూడ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న క్రీడా ప్రాంగణంలో మండల స్థాయిలో వాలీబాల్,ఫుట్బాల్,అథ్లెటిక్స్ 5 రకాల ఈవెంట్స్లతో క్రీడలు నిర్వహించబడునని ఈవెంట్స్లో పాల్గొనే ఆసక్తి గల 15 సవత్సరాల నుండి 36 సంవత్సరాల యువతీ యువకులు వారి గ్రామ పంచాయతీలలో పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నడికూడ ఎంపిడివో రాజే ంద్రప్రసాద్ తెలిపారు.లేదా నడికూడ మండల కార్యాలయంలో కూడా పేరు నమోదు చేయించుకోవచ్చని తెలిపారు.నమోదు చేయించుకున్న లిస్టు ను సోమవారం మద్యాహ్నం వరకు మండల కార్యలయంలో సమర్పించాలని ఆయా గ్రామ సర్పంచ్లకు,ఎంపిటిసిలకు తెలియజేశారు.మరియు ప్రతి కార్యదర్శులు వాలీబాల్,కోకో,కబడ్డీ,ఆటల యందు ఆసక్తి గల వారి పేరు,వయసు, ఈవెంట్,గ్రామాల వారిగా లిస్టును తీసుకురావాలని ఆదేశించారు.16 వ తేదీ 7 గంటలకు ఆటల పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.




# సమన్వయంతో సిఎం కప్ నిర్వాహణ విజయవంతం

## వరంగల్ తూర్పులోని కమిటీ సభ్యులతో సమావేశం

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధరాణి



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**
సమన్వయంతోనే సిఎం కప్ నిర్వాహన విజయవంతం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. ఖిలావరంగల్, వరంగల్ మండలాల నిర్వాహన కమిటి సభ్యులతో సమావేశం అనంతరం మేయర్ మాట్లాడుతూ సిఎం కప్ నిర్వాహనలో బాగంగా అథ్లెటిక్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో 5క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో ఖిలావరంగల్ మండలానికి చెందిన క్రీడాకారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల శంభునిపేటలో, వరంగల్ మండలానికి చెందిన క్రీడాకారులు ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇందుకోసం ఆయా డివిజన్ల కార్పోరేటర్లు క్రీడాకారులను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు జరిగే క్రమంలో బల్దియా నుండి క్రీడాకారులకు కనీస సౌకర్యాలు, స్నాక్స్ కల్పిస్తామని ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో 22 నుండి 24 వరకు జిల్లాల స్థాయిలో, 28 నుండి 31వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆటల విజయవంతం కోసం విద్య వైద్యం ఆరోగ్య పోలీస్ రెవెన్యూ మిస్సిపల్ స్పోర్ట్స్ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిపి మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 14:**
మండల కేంద్రంలో కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మేకల స్వప్న అన్నారు. ఆదివారం ధామెర, కేశవాపూర్ గ్రామాల్లో ఎంపిపి మేకల స్వప్న కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ శ్రీపతి రవిందర్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కలు పండించిన రైతులు నష్టపోకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ దావరా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు 1962 ధరతో కొనుగోలు చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శేషగిరి, దాముర ఎంపిటిసి రజిని వెంకన్న, గోరై ఆదాం, డైరెక్టర్ రాజి రెడ్డి, ముప్పు మహేందర్, కాగితాల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కమురుద్దీన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రవిందర్ రెడ్డి, సాతూర్ వెంకన్న, రాజమౌళి, అశోక్ పాల్గొన్నారు.



జనగామ వార్త



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

జనగామ టౌన్, మే14 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని ఉప్పలమ్మ సహిత శ్రీ ఆంజనేయస్వామి దేవాయలంలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం చందన పూజ పూజలతో అలంకరణ, వడమాల, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల

రఘునాథపల్లి, మే14 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని దుర్గామాత దేవాలయంలో ఆదివారం మాజీ టీపీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు సుఖశాంతుతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు ధర్మసంతోష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవి, ఎంపీటీసీ పెర్నె ఉషరవి, మండల ఎస్సీ సెల్ చైర్మన్ కడారి చిన్న నాగేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు కడారిరవి, యాదగిరి, దుర్గామాత ఆలయ పూజారి మొగిలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ యూత్‌రాష్ట్ర కార్యదర్శిగా గోరెంట్ల యాదగిరి

స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :

తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లి గ్రామానికిచెందిన గోరంట్ల యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని యాదగిరికి అందచేశారు. ఈసందర్భంగా ఆదివారం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని యువత, మహిళ విభాగాలతోపాటు అనుబంధ విభాగాలకు ముదరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల సంప్రదింపులతో కమిటీల నిర్మాణం చేయడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు బండప్రకాష్‌కు, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాసన, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, గుండ్లపల్లి శ్రీనివాస్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జగన్, జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, కార్యదర్శి సదానందం తదితరులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# రామప్ప కుంటను వదలట్లేదు

-జనగామ జిల్లాలో అక్రమంగా మట్టితరలింపు

-పట్టించుకోని అధికారులు

-ఆగ్రహం వ్యక్తంచేస్తున్న రైతులు

- వాల్టా చట్టానికి తూట్లు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ పనుల పేరిట అధికారులు, కాంట్రాక్టర్లు గ్రామసర్పంచ్, పాలకవర్గం కుమ్మక్కై కుంటలు చెరువులలోని మట్టిని యథేచ్ఛగా తోడేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. జనగామ మండలంలోని యశ్వంతాపూర్ వాగుపై రెండు సంవత్సరాల క్రితం చెక్‌డ్యాంలు నిర్మించారు. వాటి నిర్మాణ పనులు మధ్యలోనే ఆపివేయడంతో పనులు పెండింగ్‌లో ఉండడంతో బిల్లుల విషయంలో ఆలస్యం జరుగుతుంది. ఆగిన పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యతలు లేకుండా నిర్మాణం చేపట్టిన చెక్ డ్యాంలు పగుల్లు బట్టి బుంగలు పడగా కొన్ని సైడ్‌బర్మ్‌లు తెగిపోయి రైతుల పంట పొలాల్లోకి వెల్లడంతో తీవ్రంగా నష్టపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయమై పలుమార్లు చెక్‌డ్యాంల చుట్టు పక్కల రైతులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. చీటకోడూరు గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ఫేస్ 1,2 చెక్‌డ్యాంల నిర్మాణం అసంపూర్తిగా జరిగింది. దానికి రామన్న కుంట నుంచి సదరు కాంట్రాక్టర్ ఏకంగా ప్రొక్లయినర్ పెట్టి టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నాడు. ఐతే గ్రామంలోని పోడు భూములకు చెరువు కుంట మట్టిని తరలించుకుంటే రైతులపై కేసులు పెడతామని అధికారులు కాంట్రాక్టర్‌కు ఎలా అనుమతి ఇచ్చారని గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కలెక్టరన స్పందించి కుంటలోని మట్టిని తరలించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అభయాంజనేయస్వామి జయంతి

చిల్పూర్, మే14 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలోని చిల్పూర్ దేవస్థానంలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా అభయాంజనేయస్వామి వారికి పంచామృతాభిషేకం, చందన అభిషేకం, మన్యసూక్తహోమం, మూలమంత్ర హోమం స్వామివారికి పుష్పాలంకరణను అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీపొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆంజనేయస్వామి జయంతి సందర్భంగా ఆలయంలో వరంగల్ వాస్తవ్యులైన గుల్లపెల్లి శ్రీనివాస్ భవాని ప్రసాదాన్ని భక్తులకు పంపిణీచేశారు.



## పేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉపయోగపడుతాయి

పాలకుర్తి, మే14 ప్రభాతవార్త :

పేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉపయోగపడుతాయని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిరుపేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ అందిస్తున్న టీఎస్ యుటీఎఫ్ సంఘం బాధ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఈ కోచింగ్‌లు బాగా సహకరిస్తాయని అన్నారు. తనవంతు సహకారంగా విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ తరగతుల నిర్వాహకులు ఎస్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# శోభాయాత్రతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది

-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :



హనుమాన్ జయంతిని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని రిజర్వాయర్ కట్టవద్దగల ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో అభయాంజనేయ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో శాంతిని, భక్తిని నెలకొల్పాలని, ఇలాంటి శోభాయాత్రలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. శ్రీరామబంటు భజరంగబళి, వీరహనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ శోభయాత్రతో స్టేషన్‌ఘన్‌పూర్ వీధులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. యువత పెద్దసంఖ్యలో పాల్గొని జై హనుమాన్.. జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధులన్నీ మారుమ్రోగాయి. ఈ యాత్రతో హనుమాన్ జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా అన్నదాతలు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డిలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శోభాయాత్రలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి స్థానిక సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, పెసరు సారయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మునిగెల రాజు, వార్డుసభ్యులు కుంభం నరేందర్, కొలిపాక వేణు, గోనెల రేణుక ఉప్పలయ్య, హనుమాన్ భక్తమండలి బాధ్యులు ఇల్లందుల ప్రసాద్, బంగ్లా శ్రీను, రాజేంద్రప్రసాద్, కిశోర్, అనిల్ భక్తులు పాల్గొన్నారు.

# స్వర్ణజూబ్లీకి రెండులక్షల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

*స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :*



డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్‌కేంద్రంలోని నిర్మలమాత దేవాలయం విచారణ గురువు సంఘం పెద్దలు ఎమ్మెల్యే టి.రాజయ్యను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో జరపబోయే నిర్మల మాత దేవాలయ స్వర్ణజూబ్లీ వేడుకలకు ఎమ్మెల్యేను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈసందర్భంగా నిర్మలమాత దేవాలయ స్వర్ణజూబ్లీ వేడుకల నిర్వహణకు ఎమ్మెల్యే రెండులక్షలు దేవుడి కానుకగా ఇస్తానని నిర్వాహకులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.సురేష్‌కుమార్, సున్నం యాదగిరి, సింగపురం రాజు, ప్యాక్స్ డైరెక్టరన్ చింత ఎల్లయ్య, మారపల్లి ప్రసాద్, చింత శ్రీనివాస్, ఆకారపు అశోక్, జాకోబ్, జోసఫ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుపట్ల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో సంబరాలు

*లింగాలఘణపురం, మే14 ప్రభాతవార్త :*



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136స్థానాల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ కేక్ కట్‌చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, లింగాలఘణపురం ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు బర్ల కుమార్, ఓబీసీ జిల్లా సభ్యులు జోగురాజు, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, వార్డుసభ్యులు గుగ్గిల్ల యాకలక్ష్మి అబ్బసాయిలు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, మైల ఉప్పలయ్య, కాలి అంజయ్య, మైల అబ్బయ్య, రామచంద్రం, సామెల్, అంజయ్య, భాస్కర్, అబ్బయ్య, సత్తయ్య, సారంగం, సత్తయ్య, నాగేష్, ఆంజనేయులు, నరసింహులు, యాకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరిన యూత్ నాయకులు గొలనుకొండ నాగరాజుకు స్వాగతం తెలిపిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, సీనియర్‌నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*రఘునాథపల్లి, మే14 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన ఆటోడ్రైవర్ కదారి నరసింహులు శనివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడగా ఆదివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అతని స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. పరామర్శించిన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్ తదితరులు ఉన్నారు.



# సీఎం కప్ క్రీడలను జయప్రదం చేయాలి

**-కన్వీనర్ ఎంపీపీ రేఖ గట్టయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :*



డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నేడు (సోమవారం) ఉదయం 10.30కు మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తామని సీఎం కప్ క్రీడా కన్వీనర్ ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య తెలిపారు. ఈమేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ క్రీడలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఈ క్రీడల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. క్రీడలలో 15సంవత్సరాల నుంచి 36సంవత్సరాల లోపు వయసు గల యువతీ యువకులు మాత్రమే క్రీడలలో పాల్గొనేందుకు అర్హులని, క్రీడల ఇన్‌చార్జిలు పీఈటీలు గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఎ.ప్రవీణ్‌కుమార్, రమేష్‌రాజు, మహేష్ తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, 100, 200మీటర్ల రన్నింగ్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ ఎంపికైన వారు జిల్లాస్థాయిలో ఆడుతారని అక్కడ ఎంపికైన వారు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొను వారు తమవెంట ఆధార్‌కార్డు ఒరిజినల్ తీసుకుని రావాలని తెలియచేశారు. సమావేశంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

# పాలవాగు ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ డిమాండ్**

*అశ్వాపురం,మే14,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని వెంకటాపురం పంచాయతీ సమీపంలోని పాలవాగువద్ద గత 30సంవత్సరాలుగా నివాసంవుంటున్న ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్,ప్రగతిశీల యువజనసంఘం నాయకులు తాటి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వారు గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సరియైన రోడ్డు, విద్యుత్, మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారని,మూడు కిలోమీటర్లు రహదారిలేక వర్షాకాలం వారుపడే ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు.గర్భిణీలను మంచంపై తీసుకొని రావాల్సిన పరిస్థితి వుందన్నారు.సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పాలవాగు ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

# పుట్ట మధు ఆధ్వర్యంలో బిపి మండల్ పోష్టర్ ఆవిష్కరణ

*కాటారం, మే 14, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్ధన్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌ల సమక్షంలో ఓబిసీ రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ విగ్రహవిష్కరణ మంథనిలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోష్టర్‌ను ఆవిష్కరించారు. రేపు మంథనిలో పుట్ట లింగమ్మ చిరిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు దబ్బెట రాజేష్, నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, ఊర వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*చిల్పూర్, మే14 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన కొలిపాక ఎల్లయ్య కుమార్తె ప్రసన్న-రాజేంద్రప్రసాద్‌ల వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై పుష్పగుచ్ఛం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఓసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగు హరీష్, గ్రామశాఖ అధ్యక్షుడు బస్వరాజుల కొమురయ్య, మండల ఎంపీపీ సరిత బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సోమన్న ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతివేడుకలు



*పాలకుర్తి, మే14 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తదుపరి మూలవిరాట్‌కి పంచామృత చందన అభిషేకములు స్వామివారికి తమలపాకులు, పుష్పాలంకరణ, వడమాలతో అష్టోత్తర అర్చన అదేవిధంగా ఉత్సవ మూర్తికి విశేష అభిషేకములు మన్యుసూక్త విధాన మూలమంత్ర హవనము, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామచంద్ర శర్మ,ఈవో లక్ష్మీ ప్రసన్న, అర్చకులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

*మణుగూరు రూరల్,మే 14 ప్రభాతవార్త:*

మణుగూరు మండలం అరుణోదయ విద్యాలయంలో 2022-23 పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు ఆదివారం తెలంగాణ ప్రభుత్వ విప్, రేగా కాంతారావు ఘనంగా సన్మానించారు. సాయి సంజన 10బై10.సుజిత్ 9.8బై10. కావ్య చౌదరి 9.7బై10 సాదించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి, మెంమొంటోలు అందజేసి శాలువలతో సన్మానించారు. విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని,తల్లిదండ్రుల,గురువులకు పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నర్సింహరావు, అరుణోదయ విద్యాలయం యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## శివానంద ఆశ్రమంలో హనుమత్ జయంతి వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:*

భద్రాచలంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వెనుక గల శ్రీ శివానంద ఆశ్రమంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలు, పళ్ళ రసాలతో అభిషేకం చేసిన అనంతరం తమలపాకుల అర్చన చేశారు. తదుపరి 42 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కమలారాజ శేఖర్, కార్యదర్శి శ్రీలక్ష్మి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడికి తీవ్రగాయాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని గంగోలు గుర్రవేముల గ్రామాల మధ్య ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎం.గోపాలకృష్ణ అనే దివ్యాంగుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్రవాహనంపై వెళ్తున్న గోపాలకృష్ణను ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 ద్వారా భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గత 16 రోజులుగా సర్వీసును రెగ్యులర్ చేయాలంటే సమ్మెలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెను విరమించి ఆదివారం విధుల్లో చేరారు. ఆదివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో దుమ్ముగూడెం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరూ ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు విధుల్లో చేరుతున్నట్లు రిపోర్టు చేశారు. అనంతరం సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్ళి విధుల్లో పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

*రాయపర్తి, మే 14, ప్రభాతవార్త*

మండలంలోని బురాన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి రవిగౌడ్ సరితల కూతురు శ్రావణి సురేష్‌గౌడ్‌ల వివాహం ఆదివారం బురాన్‌పల్లి గ్రామంలో జరుగగా వివాహ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసల మదు, సర్పంచ్ సుధుల దేవేందర్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, బిజ్జల సోమయ్య యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

*భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన 46 మందికి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎక్కడ లేని విధంగా భూపాలపల్లి ఏరియాలో మాత్రం 46 మంది కార్మికులను అకారణంగా డిస్మిస్ చేయటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ కారణాల వలన విధుల సక్రమంగా నిర్వహించలేదని, అదే విధంగా అనారోగ్య కారణాలతో కనీసం 100 మస్టర్లు చేయలేని వారు డిస్మిస్ కావటం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు డిస్మిస్ అయిన కార్మికులు ప్రతి రోజు జీఎం కార్యాలయం చుట్టూ తిరగటం జరుగుతుందని అన్నారు. మరో సారి అవకాశం ఇవ్వాలని డిస్మిస్ కార్మికులు తిరుగుతున్నారని,



ఈ క్రమంలో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 46 మంది డిస్మిస్ అయి 10 మాసాలు గడుస్తున్నా వారి విషయంలో సింగరేణి గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ క్రమంలో డిస్మిస్ అయిన కార్మికులు పొట్టకూటి కోసం రోజు వారి కూలి పనిచేస్తున్నారని అన్నారు. డిస్మిస్ అయిన కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, ఇందుకు గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ నాయకులు సిరంగి రాజయ్య, వేణుగోపాల్ యాదవ్, బండి శ్రీనివాస్, క్రిష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో పోటెత్తిన హనుమాన్‌భక్తులు

**-హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తజనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు ఆదివారం హనుమాన్ భక్తులు భారీగా తరలి వచ్చారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధరించిన భక్తులు పర్ణశాలలోని శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకున్నారు.





హనుమాన్ భక్తులతో పర్ణశాల కిటకిటలాడింది. పర్ణశాల సమీపంలోని సీత వాగు వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం కూడా భక్తులతో నిండిపోయింది. సమీప గోదావరి నదిలో హనుమాన్ భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మణుగూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-లక్ష తమలపాకులతో సహస్రనామార్చన,108 లీటర్ల పాలతో అభిషేకం**

*మణుగూరు రూరల్,మే 14 ప్రభాతవార్త:*

మణుగూరు మండల కేంద్రంలోని పివీ కాలనీ క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ రేగాకాంతారావు, మణుగూరు డీఎస్పి రాఘవేంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, ఆంజనేయ మాలదారులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గణపతి పూజ, లక్ష తమలపాకులతో



సహస్రనామార్చన, మహా నివేదన, హారతి, శాంతి హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, మాలదారులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు హనుమాన్ ఆలయ కమిటీ అద్యక్షులు మట్టా నర్సి రెడ్డి, సెక్రటరీ నాని, సత్యనారాయణ ,భక్తులు వల్లభనేని రమణ, స్ధానిక ప్రజలు పాల్గొన్నారు.

# కర్ణాటక ఫలితాలే తెలంగాణలో కూడా





ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో పునరావృతం కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయిశంకర్‌నాయక్ అన్నారు.సాయి అద్వర్యలో అదివారం జిల్లాకేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ నియంతృత్వ పోకడలతో దేశాన్ని పాలిస్తున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధిచెప్పారని ,కులాలు మతాల మద్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నబిజెపికి కర్ణాటక తీర్పు ఒక గుణపాఠమని అన్నారు.తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో పిసిసిఅద్యక్షుడురేవంత్‌నాయకత్వంలో వరంగల్ డిక్లరేషన్ ,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్,రాహుల్ గాందీ బారత్ జోడోయాత్రలో ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పార్టీ

జెండా ఎగురవేస్తామని దీమావ్యక్తం చేశాడు .ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లాఅద్యక్షుడు బానోత్ ప్రసాద్‌నాయక్,మాజీజడ్‌పిటిసిహెచ్ వెంటేశ్వర్లు,మండల కాంగ్రెస్‌నాయకులు నర్సింగశ్రీనివాస్‌యాదవ్,పద్మమ్‌ప్రవీణ్,ఎన్‌ఎస్‌యుఐ జిల్లాఅద్యక్షుడు రియాజ్‌అన్సారీ,టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అంబాలశివకుమార్,రాజవర్ధన్‌రెడ్డి,బోయిన నరేష్,లోకందర్,యాకన్న,జలీల్,ఖాజా,రిజ్వాన్, అఖిల్,ఫిరోజ్,సందీప్‌రెడ్డి,మనోజ్,ఇస్లావత్‌సాయి, ముజ్జు,చెర్రి,అరుణ్‌నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# బిజెపిని మట్టి కరిపించిన కన్నడ ప్రజలు

**- తెలంగాణాలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే -జాతీయ ఆదివాసీ వైస్ చెర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్**



ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

మోడి, అమిషాలు ఎన్ని కుయుక్తులు పన్నినా, మతాన్ని ముందుకు తెచ్చినా కనడ ప్రజలు కాంగ్రెస్‌కే పట్టగట్టారని బిజెపిని మట్టికరిపించిన కనడ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అదివాసీ వైస్ చెర్మన్ తెలంగాణ రాష్ట్ర చెర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్. అదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో బిజెపిని తెలంగాణలో బిఅర్‌ఎస్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా కర్నాటక లాగే ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వంను ఏర్పాటు చేస్తుందనే దీమాను వ్యక్తం

చేశాడు. తెలంగాణలోని 119 స్థానాల్లో 80సీట్లు కాంగ్రెస్‌వేనని రాసిపెట్టుకోండి ఇక మీఅటలు సాగవుఅని అన్నారు.వచ్చెఎన్నికల్లో గజ్వేల్‌లో కెసిఅర్ ఓడిపోతాడు అ భయమే మొదలైందని తెలిపాడు .రాష్ట్ర సియంకు మంత్రులకు ,ఎమ్మెల్యేలకు మాత్రమే 1వతేదీన జీతాలు పడుతాయని కానిప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం జీతాలు సమయానికి పడటంలేదని తెలిపాడు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరణిపోర్టల్ రద్దుచేస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఓబిసి జిల్లాఅద్యక్షులు మేకల వీరన్న ,ఎస్టీసెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గుగులోత్ వెంట్‌నాయక్ ,మాజీ జడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు ,ఎస్టీ సెల్ జిల్లానాయకులు రవినాయక్ ,బిసి టౌన్‌ప్రసిడెంట్ వీరభద్రం ,యుగేందర్, శంకర్‌నాయక్ , గుగులోత్ కిషన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దేవతామూర్తుల ప్రతిష్టాపన




త్రిపురారం,14మే,ప్రభాతవార్త:

త్రిపురారం మండల కేంద్రంలో ఈ నెల 10నుండి 14 వరకు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల పున:,ధ్వజ,విగ్రహ,యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు టిటిడి వేద పండితులు శైవాగమశాస్త్ర ప్రావీణులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షావధాని ఆధ్వర్యంలో కంఠీరవపూజ్యం విజయ్‌కుమార్‌శర్మ ,కృష్ణశాస్త్రి ఆశిస్సులతో దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి నాగరాజు నేతృత్వంలో అల్లవరపు కామేశ్వర శాస్త్రి,కార్తికేయ సాయిమణికంఠశర్మ బ్రహ్మోత్సవంతో ఆలయ పూజారి నూతలపార్టీ లోకేష్ శర్మ, గ్రామ పురోహితులు జీడికంటి నరేంద్రాచార్యులతో కూడిన వేదపండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా,సాంప్రదాయంగా మంగళవాయిద్యాల మద్య నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం అశేష భక్త జనవాహిని నవధాన్యాలతో ధ్వజస్థంభ,దేవతామూర్తల ఆరాధన,ప్రతిష్టాపన మహోత్సవం, జీవన్యాసం, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం,ఆచార్యపూజ్య, గోదృష్టి, కుంభనిక్షేపం,మహాదాశీర్వచనం, పండిత సత్కారాలు,తో మహాక్రతువు ముగిసింది. అ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి కవిత దంపతుల సహకారంతో మహాన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బంధువులు, ఆడపడుచుల రాకతో గ్రామమంతా భక్తు కోలాహలంతో పండుగ వాతావరణంతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. స్వామివారి తీర్థప్రసాద స్వీకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ మహోత్సవంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్-కల్పన, ఎంపిటిసి అనుముల పాండమ్మ- శ్రీనివాస్‌రెడ్డి,ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి- సుశీల,అనుముల సుదాకర్‌రెడ్డి-ధనలక్ష్మి, అనుముల నర్సిరెడ్డి,ఆదినారాయణ, నగిరి వెంకన్న,శ్రీనులతో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ప్రత్యేక పూజలు:**

మండల కేంద్రంలోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన ధ్వజస్థంభ,విగ్రహ పన:ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్సే



మహబూబాబాద్ రూరల్, మే14, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం అని మండలంలోని విఎస్ లక్ష్మిపురం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నాడు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయంతో ఆదివారం సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ పాలనపై విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నాడని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదారి బుచ్చయ్య, పచ్చిపాల లింగన్న, ఏదునూరి పాపయ్య, ఆకుల యాకాంతం, కిషన్, రవి, సపావట్ రవి, మధు, నరేష్, మహేష్, సిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మరిపెడ, మే14, ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో అభయాంజనేయస్వామి భక్తులు ఆదివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాలను ఆలయ కమిటీ నిర్వహకులు విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆంజనేయస్వామి ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సేవాయార్థం చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం కల్పించారు. పూజారులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయంలో అన్నదానం నిర్వహించారు. భక్తులు హనుమాన్ పారాయణం చేసి జెండాలతో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై భారీగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణమంతా పండుగవాతావరణం నెలకొంది.

## మృతకుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



కురవి, మే14, ప్రభాతవార్త

గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కురవి వైస్ ఎంపిపి దొంగరి నర్సయ్య తల్లి నర్సమ్మ(79) మరణించింది. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆదివారం మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు పెద్ది వెంకన్నగౌడ్, మల్లు రాంచంద్రారెడ్డి, ఎంపిటిసి బోజ్యానాయక్, గ్రామప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

# పశుసంపదను కాపాడుకునేందుకే గోశాలలు



**నర్సింహులపేట, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణలో పశుసంపదను కాపాడుకునేందుకే రైతులకు అండగా ఉండటంకోసం గోశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. ఆదివారం మండలంలోని రూప్లాతండాలో శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో కార్యాలయ సూఫరిన్‌డెంట్ దుర్గం రోజా, శివపార్వతి గోశాల నిర్వాహకులతో కలిసి పదిమంది పేదరైతులకు ఇరువై లేగదూడెలను మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతులకు పశుసంపద ఎంతగానో ఉపయోగపడ్తుందన్నారు. రైతుల పశుసంపద విద్యుత్‌షాక్‌కు గురై కానీ, పిడుగుపాటుకు గురైన పశువులను కొల్పోయిన రైతులను ఆదుకునేందుకు గోశాలలు రైతులను ఆదుకుని లేగదూడెలను అందచేయనన్నట్లు తెలిపారు. గ్రామంలో పశువులకు దానలేక పోయిన ఫెడరేషన్ తరుపున పశుగ్రాసాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా తెలంగాణలో పశుసంపదను పెంచుకోవడం తమ లక్ష్యం అన్నారు. పశువద శాలలపై రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని పశువులను వదశాలలకు తరలిస్తే 1962 అంబులెన్సుకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారికి ప్రోత్సహం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుగులోతో లక్ష్మి, శివపార్వతి గోశాల ప్రతినిధి సుధాకర్, గ్రామరైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనకు చరమగీతం పాడడం ఖాయం



**తొర్రూరు రూరల్, మే 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కేసీఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడి బిజెపి నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అని బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం పల్లె కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో అన్నిరకాల పనులు చేయించుకొని వారికి అవార్డులు, రివార్డులు ఇచ్చి వారిని నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉందని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో బూత్‌స్థాయిలో పటిష్టం చేయడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో కెవిఎల్ఎన్ రెడ్డి, సోమయ్య, పాకనాటి దామోదర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, పూసల శ్రీమాన్, కోటేశ్వర్, మహేందర్, శ్రీకాంత్, నవీన్‌రెడ్డి, రాజేష్, రాజ్‌కుమార్, శ్రావణ్, శ్రీనివాస్, నవీన్, శివ, సంతోష్, గణేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ప్రత్యక్ష దైవంతో సమానం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**ఇనుగుర్తి, మే 14, ప్రభాతవార్త**

తల్లిప్రేమ కంటే గొప్ప ప్రేమ, బిడ్డల పెంపకంలో ఓర్పుకు.. ఎదుగుదలో నేర్పుకు... జీవితంలో ఓదార్పుకు... ప్రతీతగా నిలిచే తల్లి కంటే గొప్ప భద్రత ఎక్కడ లేదని, అందుకే తల్లియే ప్రత్యక్ష దైవంతో సమానమని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అంతర్జాతీయ మాతృ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో అమ్మ..నాన ట్రస్టు ఆధ్వర్యంలో గర్బినీ స్త్రీలకు పండ్లు, పోషకాలను ప్రముఖ వ్యాపార గ్రానైట్స్ దిగ్గజం వద్దిరాజు కిషన్‌తో కలిసి అందచేశారు. అంతకు ముందు మండల కేంద్రంలో వడ్డెరసంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లుతో కలిసి వడ్డెరసంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, అమ్మ..నాన ట్రస్టు వ్యవసాపకులు గంజి శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసీ చైర్మెన్ నీలం దుర్గేష్, తొర్రూరు ఎఎంసీ వైస్‌చైర్మెన్ విజయ్‌యాదవ్, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, అర్ఎస్ఎస్ చైర్మెన్ ప్రవీణ్, ఉప సర్పంచ్ దేవేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం

**తొర్రూరు రూరల్, మే 14, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురడం ఖాయం అని పార్టీ మాజీ పిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం చారిత్రాత్మకం అన్నారు. కర్ణాటకలో ప్రజలు బిజెపికి గట్టి బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో కేసిఆర్‌కు, పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఇదే గతి పడుతుందన్నారు. కులమతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపిని ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చిందని ఇక రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌పార్టీ విజయం సాదించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రైతుడిక్లరేషన్, యూత డిక్లరేషన్ హామిలను అమలుచేస్తామన్నారు. ఈ సమావేశంలో కందాడి అచ్చిరెడ్డి, దీకొండ శ్రీనివాస్, నలమాస సమ్మయ్యగౌడ్, రవినాయక్, బికంగౌడ్, రాజు, నల్లపు రాజు, అశోక్‌యాదవ్, నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# దళితరత్న అవార్డు గ్రహితకు సన్మానం

**నెల్లికుదురు, మే 14, ప్రభాతవార్త**



దళితరత్న అవార్డు గ్రహిత మంగళపల్లి కన్నను ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కడారి వెంకన్న అధ్యక్షతన పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, మాజీ నెల్లికుదురు సర్పంచ్ కస్తూరి శ్రీనువాసు, మాజీ బంజన సర్పంచ్ నెలకూర్తి వెంకట్‌రెడ్డి, మాజీ మునిగలవీడు సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు, మాజీ తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ, నాయకులు కొప్పు శ్రీనువాస్, ఉపేందర్, బాలాజీ నాయక్, యాదిరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో వెంకటాపురం విద్యార్ధి

**తొర్రూరు రూరల్, మే14, ప్రభాతవార్త**




అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గదగాని పుష్పరాజు-సంధ్య దంపతుల కుమారుడు శివతేజ ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభకనబర్చి గోల్డ్‌మెడల్ సాదించాడు. గతంలో హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణపథకం కైవసం చేసుకున్నాడు. శివతేజ అంతర్జాతీయ స్థాయిలో ఎంపికై థాయిలాండ్ వెళ్లడానికి ఆర్థికస్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న మంత్రి దయాకర్‌రావు ఖర్చుల నిమిత్తం రూ. 20వేలు అందజేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే కష్టపడి పైకి రావాలని సూచించారు. వెంటనే స్పందించిన సర్పంచ్ శీలం లింగన్నగౌడ్‌ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, పుష్పరాజ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# తాతకు తలగోరు పెట్టిన మనువరాలు

**ఇనుగుర్తి, మే 14, ప్రభాతవార్త**

మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మదూరి రాంగోపాల్ వడగాల్పులకు ఆదివారం మృతిచెందటంతో తలకొరివి పెట్టడానికి ఉన్న ఒక్కగానొక్క కొడుకు గతంలో మృతిచెందటంతో మనువరాలు తాతకు తలకొరివి పెట్టిన అరుదైన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....మృతుడు రాంగోపాల్‌కు కుమారుడు గతంలో చనిపోవడంతో ప్రస్తుతం మృతునికి



బార్య అనసూర్య, కూతురుతోపాటు మృతిచెందిన కుమారునికి ఇద్దరు కూమార్తెలు ఉన్నారు. కాగ తాతకు పెద్ద మనుమరాలు కణ్వీత తలకొరివి పెడ్తుంటే భందువులు, గ్రామస్తులు భోరున విలపించారు.

# గూడూరులో ఘనంగా హనుమాన్ జయంతి

## పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమం

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను స్థానిక హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా తొలుత స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అదే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. శివాలయం ప్రాంగణంలో హనుమాన్ మాలధారులు భక్తి ప్రపత్తుల మధ్య ఇరుముడి ధరించి అక్కడి నుండి లక్ష్మీనారాయణస్వామి ఆలయం వరకు ఆ తర్వాత పట్టణ వీధుల్లో హనుమాన్ ఛాలీసా, రామనామ పారాయణంతో నగర సంకీర్తన నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మచ్చర్ల మాజీ ఎంపిటిసి



సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో గురుస్వాములు మేర్గు మల్లయ్యగౌడ్, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎలగం భాస్కర్, బల్సుకూరి సంపత్, బాషబోయిన అయిలయ్యలతో పాటు పలువురు హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

## తండాల్లో పోలీసుల కార్డాన్ సెర్చ్

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



మండలంలోని రాములుతండా, చిర్రకుంటతండా, పడమటితండా ప్రాంతాల్లో గూడూరు పోలీసులు ఆదివారం కారా ్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం, బీర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత ప్రాంతాల్లో సోదాలు జరిపి అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 50 కేజీల నల్లబెల్లం, 5కెజీల పటిక, 40 లీటర్ల గుడుంబా సీజ్ చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. గుడుంబా కాచేందుకు సిద్దం చేసి ఉంచిన 1500 లీటర్ల పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్డాన్ సెర్చ్‌లో భాగంగా సరైన ప త్రాలు లేకుండా ఉన్న 22 ద్విచక్రవాహనాలను, ఒక కారును సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ యాసిన్, ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్, నగేష్, ఉపేందర్‌లతో పాటు ఎఎస్ఐలు, హెచ్‌సిలు, పిసిలు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎడవల్లి

*పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని శేఖరంబంజర గ్రామంలో నెలకొల్పిన బొడ్డురాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, పూజారులు ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందని, ముత్యాలమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కొండం వెంకన్న గౌడ్, ఓబీసీ అధ్యక్షుడు బానాల నరసింహా చారీ, బాలు నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

*పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:*



హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రీరోడ్‌లోని దశావతారములు గల శ్రీ సీతారామాలయంలో ఆంజనేయస్వామివారికి తమలపాకు పూజలు, అభిషేకాలు, సింధూరంతో కూడిన పూజలను భక్తులచే ఆలయ వేద పండితులు శ్రీనివాసాచార్యులు జరిపించారు. హనుమత్ జయంతి సందర్భంగా సూర్యాపేట నుంచి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాకారుల బృందం హనుమద్ గానం హనుమత్ చాలీసా రామగానం ఆలపించారు. అనేక అవార్డులు పొందిన చిన్నారులు దాక్షిని, శ్రీహిత, జశ్వితలు చక్కటి రామగానం, హనుమత్ గానంతో భరటనాట్యం చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాల్వంచ కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో చిన్నారులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పసుమర్తి నిర్మల, చితిరాల స్రవంతి, తాటికొండ స్వప్న, పార్వతి, బ్రహ్మాజీ, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నరసమ్మలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పూజలు

*పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాలొనగని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం దేవాలయం ప్రధాన పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బందెల శ్రీనివాస్, మేడిది సంతోష్‌గౌడ్, కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, కబీర్, మల్లెల రవిచంద్ర, పాండురంగాచారీ పాల్గొన్నారు.

## రేపటి నుంచి సీఎం కప్ కీడ్రలు

*ములకలపల్లి, మే 14 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్- 2023 కీడ్రలు 16, 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఆదివారం తెలిపారు. క్రీడాకారుల్లో బాలురకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 నుంచి 35 ఏళ్లలోపు వారు ఈ క్రీడలకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9959585974ను సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

## ముదిరాజ్ మహాసభ యూత్‌రాష్ట్ర కార్యదర్శిగా గోరెంట్ల యాదగిరి

*స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :*

తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లి గ్రామానికిచెందిన గోరంట్ల యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని యాదగిరికి అందచేశారు. ఈసందర్భంగా ఆదివారం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని యువత, మహిళ విభాగాలతోపాటు అనుబంధ విభాగాలకు ముదరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల సంప్రదింపులతో కమిటీల నిర్మాణం చేయడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు బండప్రకాష్‌కు, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాసన, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

*లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగన సెక్రటరీ లావుడ్యా పూర్న తండ్రి లావుడ్యా భద్రు జ్ఞాపకార్థం పెద్దతండా క్రికెట్ క్లబ్, రెండు టీం సభ్యులకు 22 మందికి టీషర్ట్‌లను అందించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచనలతో లావుడ్యా పూర్ణ వీటిని అందించారు. రానున్న కాలంలో మీ అందరి సహకారాలతో గ్రామ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తోడ్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, భూక్యా వర్మ, నుణావత్ అశోక్, వినోద్, సురేష్‌బాబు, శ్రీహరి, చంటి, గణేష్, లోకేష్, వీరన్న నాయక్, అనీల్ నాయక్‌లు పాల్గొన్నారు.

## కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:*

కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీదాసాంజనేయ స్వామి మందిరం లక్ష్మీదేవిపల్లిలో రథయాత్రలో పాల్గొన్నభక్తులకు వేసవికాలం వల్ల దాహార్తిని తర్చీడం కోసం మజ్జిగ, జ్యూస్ పంపిణీ చేశారు. గత 12 సంవత్సరాలుగా కూరా బాలకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా సహాయం కోసం వస్తే తమవంతుగా సాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రదీప్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

### - పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

*కొత్తగూడెం, మే 14 - ప్రభాతవార్త:*

హనుమాన్ జయంతి సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని అన్నదానం చేశారు. కిరణ్, దాము ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరిగింది. పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కాపు కృష్ణ, చిలుక రవి, సత్యనారాయణ, ఫిషన వెంకట్, పోస్టాఫీస్ యూత్ పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్

**భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో సీఎస్ ఆర్ ప్రాజెక్టు కింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సహకారంతో కోటితో అభివృద్ధి పనులు చేపట్టగా మరో ఏడు కోట్లతో పనులను, పట్టణంలో 66 లక్షలతో నిర్మించిన సఖి వన్ స్టాఫ్ సెంటర్‌ను, 25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను మంత్రి, భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడేడ్ల లాగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. గతంలో 200 పెన్షన్ కోసం 65 ఏళ్లు నిండాలనే నిభందన ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో నేడు 2 వేల పెన్షన్ అందించటం జరుగుతుందన్నారు. మహిళలు బిందెలు పట్టుకొని నీళ్ల కోసం వెళ్లే వారని నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వన్ స్టాప్ సెంటర్ ఇప్పటికే 33 కేంద్రాలు సేవలను అందిస్తున్నాయని, హింసకు గురైన మహిళలు, బాలికలకు, సఖీ పథకం ద్వారా న్యాయ, వైద్య సహాయం అందించటం జరుగుతుందని వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు గతంలో కోటి రూపాయల వ్యయంతో పాఠశాలల్లో డిజిటల్ క్లాసు రూంలను ఏర్పాటు చేయగా, ప్రస్తుత సంవత్సరం మరో ఏడు కోట్లతో సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం కింద 19 గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నారని, సిఎస్ఆర్ కింద భూపలపల్లి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇకపై పిల్లలకు, మహిళలకు, బాలింతలకు సన్న బియ్యం సరఫరా చేయటం జరుగుతుందని, ఆరోగ్య లక్ష్మి పథకం కింద కేసిఆర్ న్యూట్రిషన్ పథకంను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటివల విడుదల చేసిన ఇంటర్, పదవ తరగతి ఫలితాల్లో ప్రవేట్ సంస్థలకు దీటుగా ప్రవేట్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, జిల్లాలో 49 ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 5వ స్థానంలో నిలిచిందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్కార్ బడులలో పిల్లలకు అల్పాహారం అందించటం జరుగుతుందని అన్నారు. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలను ఉసిగోల్పి, మతోన్మాదంను రెచ్చగోట్టుతున్నాయని, ఇట్టి దుర్మార్గపు పనులకు కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. బీజేపీ, కాంగ్రేస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్మ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, అదనపు కలెక్టర్ టివిస్ దివాకర, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గోన్నారు.






# కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :**



కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కవిత ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ ఆఫ్ ది తెలంగాణ గవర్నమెంట్ ఫర్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్-ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఎల్కతుర్తి గ్రామం, హన్మకొండ జిల్లాకు చెందిన డాక్టర్ మునిగడప కవితను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :**



కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గందె క్రాంతికుమార్ జెనెటిక్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ బ్రింజాల్ విత్ బిజె ఎన్‌పీఆర్ 1 జెని ఫర్ ఫంగల్ రెసిస్టన్స్ అనే అంశంపై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ పెద్దబోయిన వెంకటయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. వెంకటపూర్ గ్రామం ములుగు జిల్లాకు చెందిన డాక్టర్ గందె క్రాంతికుమార్‌ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# భూగర్భ జలాల పెరుగుదలకు అధికారులు కృషిచేయాలి

## పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** భూగర్భ జలాల పెంపుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని, అలాగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలశక్తి అభియాన్ సభ్యుల పర్యటన, పాలిటెక్నిక్ పరీక్షల నిర్వహణలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెలలో కేంద్ర జలశక్తి మిషన్ సభ్యులు పర్యటిస్తున్నందున జిల్లాలో భూగర్భ జలాల పెంపుపై చేపట్టిన చర్యల గురించి వారికి వివరించాలని తెలిపారు. వాటర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, చెక్‌డ్యాంలు, కుంటలు, చెరువు పనుల మరమ్మతుల వివరాలు వ్యవసాయ శాఖ అటవీశాఖ, హార్టికల్చర్, ఇరిగేషన్, భూగర్భ జలశాఖ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జలవనరుల సంరక్షణ భూగర్భ జలాల పెంపు ఆవశ్యకతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు ఎలా అమలు, అందుతున్న సౌకర్యాలపై వారికి తెలియచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు..:

ఈనెల 17వ తేదీ (బుధవారం) ఉదయం 11గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రతీ సెంటర్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, జిల్లా వ్యాప్తంగా 1698మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు ప్రభుత్వ సూచనల మేరకు అన్నిచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో మన్సూరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, పాలిసెట్ కోఆర్డినేటర్ నర్సయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఉద్యాన వన శాఖ అధికారిణి కెఆర్.లత, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమీసాల స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర కోర మీసాల స్వామిని హన్మకొండ జిల్లా సివిల్ సిటిజన్ జడ్జి శాంతి ఆదివారం సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ అభివృద్ధి కమిటి చైర్యన్ మాడిశెట్టి కుమారస్వామి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి ప్రత్యేక పూజలు అభిశేకాలు నిర్వహించి ధేవస్థానం తరుపున శేష వస్త్రాలతో జడ్జికుటుంబ సభ్యులకు అర్చకులు సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాంబాబు, రమేశ్, వీరభద్రయ్య, శ్రీకాంత్, శరత్, సందీప్, శివకుమార్, శ్రావణ్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఉమ్మడి జిల్లాలో ఎంతో మందికి నృత్య కళాకారులుగా తయారు చేసి సేవలంఇంచిన ఆనంద్‌రాజ్ మాస్టర్ స్మారకార్ధం పురస్కరించుకొని నృత్య విద్యార్థులు కళాకారుల నేతృత్వంలో జూన్ 4వ తేదిన జరుగనున్న హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో స్టేట్ లెవల్ డ్యాన్స్ పోటీలను నిర్వహించబోతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కాంపిటేషన్‌కి సంబంధించిన పోస్టర్‌ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల అనీల్‌కుమార్, డిఎస్ టెంపుల్ చైర్మన్ ఎలంటి సతీష్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి రద్దు అదనపు కమీషనర్ ఇంచార్జి అనిస్‌ఉర్‌రసీద్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ బల్దియాలో 15వ తేది సోమవారం జీడబ్ల్యు ఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్టు జీడబ్ల్యూ ఎంసి ఇంచార్జి అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రసీద్ ఆదివారం ఓ ప్రకటణలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూ ఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.